తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

28- జనవరి

2026

సంపుటి 100

సంచిక 9

వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna


## పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి

గ్రామీణ ఉపాధి కల్పన కోసమే జిఆర్‌ఎఎంజి చట్టం

దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర

ఇండియా డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది

- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము-- జిఆర్‌ఎఎంజి చట్టంపై ప్రతిపక్షాల ఆందోళన



3 లో

## విమాన ప్రమాదంపై విచారణ జరిపిస్తాం



3 లో





మేడారంలో తొలిఘట్టం

మరిన్ని కనుగొనండి

బంగారం వెండి ఆభరణాలు

గద్దెలపైకి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు

నేడు గద్దెమీదకు సమ్మక్క రాక

# భక్తజన సంద్రం

**ములుగు/మేడారం, జనవరి 28, తరంగాలు** : మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో బుధవారం తొలి అంకం ఘనంగా ప్రారంభమైంది. గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సారలమ్మ తల్లి, పగిడిద్దరాజు, గోవిందరాజులను గద్దెలపైకి ప్రతిష్ఠ కార్యక్రమం భక్తుల జయజయధ్వానాల నడుమ ఘనంగా సాగింది. కన్నెపల్లి గుడి నుంచి ప్రధాన పూజారి ఆధ్వర్యంలో.. భారీ పోలీసు బందోబస్తు మధ్య మేడారం చేరుకున్న సారలమ్మ తల్లిని గద్దెపై ప్రతిష్ఠించారరాజకీయ విశ్లేషణ పుస్తకాలఅడవుల మధ్య ప్రతిధ్వనించిన సంప్రదాయ వాయిద్యాలు, గిరిజనుల నృత్యాలతో మేడారం భక్తి పారవశ్యంతో శివాలూగింది. జంపన్నవాగు నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉండే సారలమ్మ తల్లిని గద్దెపైకి తీసుకువచ్చి ప్రతిష్ఠించటంతో.. సమ్మక్క సారలమ్మ జాతర అధికారికంగా ఆరంభమైందని గిరిజన పెద్దలు ప్రకటించారు. తల్లి దర్శనానికి తరలివచ్చిన భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, ఎదుర్కొల్లి చ్చారు. నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.తమ కోరికలను తీర్చాలని వనదేవతలకు కోరుకున్నారు. జాతర తొలి రోజునే లక్షలాది భక్తులు మేడారానికి తరలిరావడంతో అర ణ్య ప్రాంతమంతా జనసంద్రమైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేప ట్టింది. సారలమ్మను గద్దెపై ప్రతిష్ఠించటంతో ప్రారంభమైన ఈ మహాజాతర గురువారం సమ్మక్క తల్లి రాకతో మరింత ఉత్సవ శోభను సంతరించుకోనుందిదేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన గద్దె జనసంద్రాన్ని తలపిస్తున్న వనదేవతల ప్రాంగ ఎత్తు బంగారం సమర్పిస్తూ మొక్కుల సమర్పమేడారంములుగు జిల్లాలోని మేడారం భక్తజన జాతరగా మారింది. బుధవారం లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో వనదేవతల ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది. తెలంగాణ నుంచే కాకుండా మహారాష్ట్ర, ఏపీ, చత్తీస్‌గఢ్

వివరాలు 2లో..


# 'పుర'పోరు.. గెలిచేదెవరు?

## అన్ని పార్టీలకు అగ్నిపరీక్ష కానున్న మున్సిపల్ ఎన్నికలు

సూర్యాపేట, జనవరి 28

**జనవరి 28, తరంగాలు:** మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కూడా బుధవారం నుండే ప్రారంభం కావడంతో మున్సిపల్ ఎన్నికలు వేడెక్కాయి. నామినేషన్లకు గడువు కేవలం మరో రెండు రోజులే ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలకు అభ్యర్థులను ఖరారు చేయడం కొంతమేర పూర్తవగా మిగిలినవి తలకు మించిన భారంగా మారిపోయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్తో పాటు 17 మున్సిపాలిటీలు ఉండగా, ఒక్క నకిరేకల్ మున్సిపాలిటీ మినహా మిగతా మున్సిపాలిటీలకు

వివరాలు 2లో..




## ఇదిగో ఎక్సైజ్ స్కాం

మైక్రో బేవరేజ్ టెండర్ల పంపకాలు

మొత్తం 110 అప్లికేషన్లలో 25..

ముఖ్యనేతకు 21, మంత్రికి 4టెండర్లు ఇచ్చేందుకు సిద్ధం

ఒక్కో బేవరేజ్ దగ్గర

తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు



3 లో

సామాజిక పరివర్తనకు

## జైళ్లశాఖలో సంస్కరణలు

స్టాళ్లను పరిశీలిస్తున్న బండి సంజయ్, జైళ్లశాఖ ఉన్నతాధికారులు



2 లో

విమాన దుర్ఘటనలో

# అజిత్ పవార్ మృతి

బారామతిలో కూలిన ప్రైవేట్ జెట్

మరో నలుగురూ మరణం

విజిబిలిటీ లేకపోవడమే కారణమా?





2 లో

# భూ కేటాయింపులే ప్రధానం

విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలు- మంత్రి మండలి నిర్ణయం

-- ఎలక్ట్రిసిటీ డ్యూటీ పెంచేందుకు బిల్లు



**అమరావతి జనవరి 28, తరంగాలు:** భూ కేటాయింపులే ప్రధానంగా రాష్ట్ర మంత్రిమండలి సమావేశం బుధవారం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలు కేటాయించారు. సోలార్, కాంప్రెస్డ్ బయోగ్యాస్(సిబిజి) ప్లాంట్లకు లీజు పద్ధతిలో ఈ కేటాయింపులు చేసినట్లు అధికారికంగా తెలిపారు. మంత్రి మండలి సమావేశ అజెండాలో మొత్తం 32 అంశాలు ఉండగా, వాటిలో 24 అంశాటు భూ కేటాయింపులకు సంబంధించినవే కావడం గమనార్హం, ఈ సమావేశంలో

వివరాలు 2లో..

# కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

## ఉప్పాడ సముద్ర రక్షణ గోడ ప్రతిపాదనలు

న్యూఢిల్లీ **జనవరి 28, తరంగాలు::** ఉప్పాడ సముద్ర రక్షణ గోడకు సంబంధించిన ప్రతిపా దనను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిం చడానికి అవకాశం కల్పించినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నాడిక్కడ కేంద్ర హోం

వివరాలు 2లో..



## కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

మొదటి పేజి తరువాయి

మంత్రి అమిత్ షాతో పవన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నెలకొన్న రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలిసింది. మా మధ్య అర్థవంతమైన చర్చ జరిగిందని, రాష్ట్రంలోని సమస్యలు, ప్రజలకు, పరిపాలనకు సంబంధించిన అనేక ఇతర ముఖ్యమైన విషయాలపై తాము సమగ్రంగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారపిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయండిపిఠాపురం రైల్వే స్టేషన్ ను మోడల్ స్టేషన్ గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రైల్వే శాఖ మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్‌ను కోరారు.ఆయనతో సమావేశమై నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను పవన్ చర్చించారు. రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు పలు అంశాలపై ఇరువురు చర్చించారు. సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పిఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైల్ ప్రణాళికకు అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు.పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వే స్టేషన్‌ను అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.

## భూ కేటాయింపులే ప్రధానం

మొదటి పేజి తరువాయి

తీసుకున్న నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాల శాఖమంత్రి కొలుసు పార్థసారధి ఆ శాఖ డైరెక్టర్ విశ్వనాథన్‌తో కలిసి విలేకరులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) బిల్లు-2025ను రాష్ట్రశాసనసభలో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎపి ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) ఆర్డినెన్స్-2025 స్థానంలోకి ఇది వస్తుందన్నారు.గతంలో 6పైసలుగా ఉన్న సుంకాన్ని వైసిపి ప్రభుత్వం రూపాయికి పెంచింది. దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో పెంచిన సుంకం వసూలు చేసే అంశంపై హైకోర్టులో వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్ట సవరణ చేస్తున్నామని, దీనివల్ల ఇప్పటికే వసూలు చేసినవాటికి చట్టబద్ధత రావడమే కాకుండా భవిష్యత్తులో గందరగోళం ఉండదని మంత్రి పార్థసారధి చెప్పారు. రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న 2.61లక్షల ఇళ్లను జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు అవసరమైన రూ.4, 451కోట్లను హడ్కో నుంచి టిడ్కో రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ కల్పించిందన్నారు. పిఎంఎవై-1 కింద ఇళ్లు, స్థలాలు కావాలని 10 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 7.50లక్షల వరకూ అర్హులుగా ఉండొచ్చని మంత్రిమండలి అభిప్రాయ పడినట్లు చెప్పారు. 2029 నాటికి రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ శాశ్వత గృహాలు, ఇళ్ల స్థలాలు సమకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో పెన్షన్ పొందుతున్న తల్లిదండ్రులు ఇద్దరూ మరణిస్తే మైనర్‌పిల్లలకు పెన్షన్ అందించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 71.63లక్షల క్యూబిక్ మీటర్ల రాయికోసం 902 కొండను తవ్వేందుకు మెఘా కంపెనీకి అనుమతి ఇచ్చామన్నారు. ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటేడ్ హడ్కో నుంచి రూ.900కోట్ల ప్రత్యేక గడువు రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారుఅథ్లెట్ జ్యోతికి ప్రోత్సాపఅథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతి డిగ్రీ పూర్తిచేసిన తర్వాత అర్హతను బట్టి ప్రభుత్వంలో గ్రూప్-1హోదాలో ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలం కేటాయించడంతో పాటు రూ.85లక్షల నగదు ప్రోత్సాహకం, విదేశీ శిక్షణ, ఆహారం, ఇతర అవసరాల కోసం రూ.43 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామన్నారువిద్యుత్ ప్రాజెక్టులకు భూ కేటాయింపులు ఇలా..విద్యుత్ ప్రాజెక్టుల కోసం 5975.64 ఎకరాలను 33 ఏళ్లపాటు ప్రభుత్వ, ప్రైవేట్ భూములను రిలయన్స్ కంపెనీకి, ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్‌కు అప్పగించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారధి చెప్పారు. రిలయన్స్ కంపెనీ రాష్ట్రంలో 500 కంప్రెసడ్ బయోగ్యాస్(సిబిజి) ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి పార్థసారధి చెప్పారు. రోజుకు ఒక టన్ను సామర్థ్యం ప్లాంట్లకు న్యాపియర్ గ్రాస్ పెంచేందుకు 40 ఎకరాలు భూమి అవసరమని తెలిపారు. రిలయన్స్ కంపెనీ ప్రకాశం జిల్లాలో ఇప్పటికే స్థాపించిన ప్రాజెక్టుల కోసం కొనకమెట్లలో 1069.15 ఎకరాల ప్రభుత్వ భూమి, పిసిపల్లి మండలం పెద్దెర్లపాడులో 475.57 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏడాదికి రూ.15వేల సోలార్ ప్రాజెక్టుల కోసం అనంతపురం లీజు ప్రాతిపదికన ఎపి సోలార్‌పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటేడ్‌కు కేటాయించేందుకు ఆమోదించినట్లు కోసం అన్నమయ్య జిల్లాలోని తుముకుంట, వేలిగల్లు గ్రామాల్లో 1240.57 ఎకరాలు, నంద్యాల జిల్లా గాడివేములా మండలం గాని గ్రామంలో 542.27ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు అప్పగించేందుకు నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్ట్ దక్షిణభాగంలో వాడుకున్నందుకు బదులుగా, జిల్లాలోని భూములను అటవీశాఖకు అప్పగించేందుకు230 ఎకరాలు, కొండపురం మండలం తురుపు యొఱ్ఱబల్లి గ్రామంలోని 468.06 ఎకరాలు, సీతారామపురం మండలం దేవరాజు-సురయపల్లి గ్రామంలోని వివిధ సర్వే నెంబర్లలోని 55.82 ఎకరాలు, ఉదయగిరి మండలంలోని ఎల్‌పిఎంలో 87.97 ఎకరాలను అటవీశాఖకు బదిలీ చేశారు.

# భక్తజన సంద్రం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి ఆదివాసి గిరిజనులు, భక్తులు మేడారానికి తరలివచ్చారు. దీంతో మేడారానికి వచ్చే దారులన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. వెంట తెచ్చుకున్న కోళ్లను వనదేవతల గద్దెల సమీపంలో గాల్లోకి ఎగురవేస్తూ భక్తులు సందడి చేస్తున్నారుసోషల్ మీడియా మార్కెటింగ్ సేవలుకుటుంబాలను చల్లగా దీవించు తల్లీ అంటూ దేవతలను కొలుస్తున్నారు. ఎత్తు బంగారాలను సమర్పిస్తున్నారు. వచ్చే నాలుగు రోజులు భారీ సంఖ్యలో భక్తులు మేడారంకు తరలిరానున్నారు. మేడారం వెళ్లే దారి పొడవునా గిరిజన మహిళల నృత్యాలు, కోయ దొరల కొమ్ము బూరల శబ్దాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడి వాతావరణం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తుతోంవిదేశాల నుంచి కూడా మానవ శాస్త్ర పరిశోధకులు ఈ అరుదైన గిరిజన సంస్కృతిని అధ్యయనం చేయడానికి విచ్చేస్తున్నారు. జాతర అధికారికంగా ఇప్పుడే మొదలైనప్పటికీ, రద్దీని దృష్టిలో ఉంచుకుని గత వారం రోజుల నుంచే భక్తులు మేడారానికి తరలివస్తున్నారు. ఇప్పటికే సుమారు 50 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి రూ. 251 కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులను పూర్తి చేసిందిఅడవి తల్లుల ఆశీస్సుల కోసం..క్షలాది మంది భక్తుల రాకతో మేడారం అడవి పులకించిపోతోంది. ఆధునిక కాలంలోనూ ఆదివాసీ సంప్రదాయాలు ఎంత శక్తివంతంగా ఉంటాయో చాటిచెప్పే ఈ జాతర, కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.. అది కోట్లాది మంది నమ్మకం. మేడారంలో ఎక్కడ చూసినా బెల్లం (బంగారం) కుప్పలే కనిపిస్తున్నాయి. భక్తులు తమ కోరికలు తీరినందుకు కృతజ్ఞతగా తల్లులకు 'బంగారం' సమర్పించుకుంటున్నారు. గిరిజన ఆచారం ప్రకారం గొర్రెలు, మేకలను సమర్పించి వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్నారుకిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న జంపన్న వాగు ఇప్పుడు భక్తుల స్నానాలతో జన సముద్రాన్ని తలపిస్తోంది. వాగులో స్నానం చేస్తే పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాగా గద్దెల వద్ద తొక్కిసలాట జరగకుండా అత్యాధునిక సెన్సార్ల ద్వారా రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. 50కి పైగా మొబైల్ మెడికల్ యూనిట్లు, ఎమర్జెన్సీ కోసం ఎయిర్ అంబులెన్స్ సౌకర్యం సిద్ధంగా ఉన్నాయి. భక్తుల కోసం ప్రత్యేకంగా 'మేడారం యాప్' అందుబాటులోకి తెచ్చారు, దీని ద్వారా పార్కింగ్ ప్లేసులు, ట్రాఫిక్ అప్డేట్స్ తెలుసుకోవచ్చు.కాగా మంత్రి సీతక్క స్వయంగా జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 42,000 మంది ప్రభుత్వ సిబ్బందిని విధుల్లో ఉంచారు. ముఖ్యంగా తప్పిపోయిన వారిని గుర్తించేందుకు ఈసారి 'క్యూఆర్ కోడ్' ట్యాగ్లను చిన్నపిల్లలకు, వృద్ధులకు ధరింపజేస్తున్నారు. కాగా మేడారం వెళ్లే రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రైవేట్ వాహనాల్లో వెళ్లే భక్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అధికారులకు సహకరించాలని పోలీసులు కోరుతున్నారుపగలు భక్తుల రద్దీతో నిండిపోయే మేడారం, రాత్రి వేళ అద్భుతమైన కాంతులతో మెరిసిపోతున్నది. వాగు ఒడ్డున, చెట్ల కింద వేలాది మంది భక్తులు వంటలు చేసుకుంటూ, చిన్న చిన్న దీపాలు వెలిగిస్తారు. ఆకాశం నుంచి చూస్తే అడవి అంతా నక్షత్రాలు నేల మీద రాలినట్లు కనిపిస్తుంది. లక్షలాది మందికి భోజనం అందించడం సామాన్య విషయం కాదు. కానీ మేడారంలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ప్రతి అడుగునా అన్నదానం నిర్వహిస్తున్నారకులమతాలకు అతీతంగా అందరూ ఒకే చోట కూర్చుని భోజనం చేయడం ఇక్కడి ప్రత్యేకత. చాలా మంది భక్తులు తమ ఇళ్ల నుంచే బియ్యం, పప్పు తెచ్చుకుని, మేడారం చెట్ల కింద 'వన భోజనాలు' చేస్తారు. ఇది ఒక గొప్ప పర్యాటక అనుభవాన్ని కూడా ఇస్తుంది. మేడారం అంటే కేవలం మొక్కులు తీర్చుకోవడం మాత్రమే కాదు, అది తెలంగాణ గిరిజన అస్తిత్వానికి, ధైర్యానికి ప్రతీక. ఆధునిక ప్రపంచం లో మనిషికి, ప్రకృతికి ఉన్న విడదీయరాని బంధాన్ని ఈ జాతర గుర్తు చేస్తుందితెలంగాణ పర్యాటకఅత్యంత కీలక ఘట్టం సమ్మక్క ఆగమనంమేడారం జాతరలో అత్యంత కీలక ఘట్టం సమ్మక్క ఆగమనం. ఆ వనదేవతను గురువారం కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలో మేడారం సమీపంలోని చిలుకల గుట్ట పైనుంచి తీసుకొస్తారు. కుంకుమభరిణ రూపంలోని సమ్మక్కను తీసుకొచ్చే క్రమంలో పోలీసులు గౌరవ సూచకంగా గాల్లోకి కాల్పులు జరుపుతారు. అనంతరం సమ్మక్కను గద్దెపై ప్రతిష్టిస్తారు. వనదేవత మేడారం గద్దెకు వస్తున్న సమయంలో శివసత్తుల పూనకాలు, డప్పుల మోతతో అడవి మారుమోగిపోతుందికాగా ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాన కుంభమేళాగా ఖ్యాతిగాంచిన మేడారం మహాజాతరను నాలుగు రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జాతరకు పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోటిన్నర మందికిపైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు మహిళ తలకు తీవ్ర గాయ కన్నీరు పెట్టుకున్న వృద్ధులుములుగు/మేడారం,మేడారం జాతర సందర్భంగా బుధవారం భక్తుల రద్దీతో స్వల్ప తొక్కిసలాట జరిగింది. దర్శన క్యూ లైన్ల వద్ద తోపులాట జరగడంతో పలువురు మహిళలు, వృద్ధులు కింద పడిపోయారు. ఈ ఘటనలో ఓ మహిళ తలకు తీవ్ర గాయమవ్వగా, అక్కడే ఉన్న ఎన్?ఎస్?ఎస్ వలం టీర్లు ఆమెను ఆసుపత్రికి తరలించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో క్యూ లైన్లు కిక్కిరిసిపోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తోపులాటలో కిందపడ్డ వృద్ధులు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా దర్శనానికి సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణాల కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని గుర్తించిన పోలీసులు.. ములుగు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఆ షాపులను తొలగించారు.

# విమాన దుర్ఘటనలో అజిత్ పవార్ మృతి

బారామతి : మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నేత అజిత్ పవార్ బుధవారం ఉదయం పూనే జిల్లాలోని బారామతిలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారు. ఆయనతో పాటు మరో నలుగురు వున్న ప్రైవేటు విమానం బారామతి ఏరియాలో ఉదయం 8.40గంటలకు ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తూ కుప్పకూలింది. ప్రైవేటు విమానం పైలట్, కో పైలట్, విమాన అటెండెంట్, అజిత్ పవార్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఒకరు ఈ ప్రమాదంలో మరణించారు. ఫిబ్రవరి 5న మహారాష్ట్రవ్యాప్తంగా జరగనున్న జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభల్లో పాల్గనేందుకు పవార్ ముంబయి నుండి బారామతి బయలుదేరారుఆ సమయంలో బారామతి విమానాశ్రయంలో విజిబిలిటీ చాలా తక్కువగా వుందని బహుశా అదే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు చెప్పారు. సమగ్ర దర్యాప్తు తర్వాత అసలు కారణం వెల్లడి కాగలదన్నారు. కాగా, విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో (ఎఎఐబి)కి చెందిన బృందం ఢిల్లీ నుండి బయలుదేరి సంఘటనా స్థలానికి వెళ్లిందిఉదయం 8.10గంటలకు ముంబయిలో బయలుదేరిన లియర్‌జెట్ 45 విమానం దాదాపుగా 8.45గంటల సమయంలో ఒక్కసారిగా రాడార్ నుండి అదృశ్యమైంది. ఆ తర్వాత కొద్ది నిముషాల వ్యవధిలోనే కూలిపోయింది. విమానంలో పవార్ సహా ఐదుగురూ మరణించారని డిజిసిఎ అధికారులు ధృవీకరించారు. విమానాశ్రయానికి సమీపంలో రెండు ముక్కలుగా విరిగిపడిన విమాన ప్రమాద దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఢిల్లీకి చెందిన చార్టర్ కంపెనీ విఎస్‌ఆర్‌కు చెందిన మిడ్ సైజ్ బిజినెస్ జెట్ ఇది. గతంలో కూడా ఇదే మోడల్ విమానం వైజాగ్ నుండి ముంబయి వెళుతూ ముంబయి విమానాశ్రయంలో కుప్పకూలింది. అయితే ఆనాటి ఘటనలో ఎవరూ మరణించలేదుకాగా, మహారాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు సంతాపదినాలు ప్రకటించింది. పూర్తి అధికార లాంఛనాలతో గురువారం ఉదయం బారామతిలో అంత్యక్రియలు జరగనున్నాయి. సమాచారం తెలిసిన వెంటనే రామ్మోహన్ నాయుడు, పౌర విమానయా శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహల్ బయలుదేరి వెళ్ళారు. విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించిన ఘటనపై ప్రధాని, హోం మంత్రి సహా పలువురు నేతలు, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రన్‌వే కనిపించడం లేదవిమానం ల్యాండ్ కావడానికి రన్‌వే కనిపిస్తోందా అని ఎటిసి బారామతి పైలట్లను ప్రశ్నించగా తొలుత లేదని చెప్పారు. దాంతో విమానం కాసేపు గాల్లో చక్కర్లు కొట్టింది. ఆ తర్వాత రెండోసారి రన్‌వే కనిపిస్తోందా అని అడిగేసరికి పైలట్లు సానుకూలంగా స్పందించారన్నారు. దాంతో ల్యాండింగ్‌కు అనుమతించారని మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అనుమతి ఇచ్చిన కాసేపటికే విమానం కుప్పకూలిందని చెప్పారు. ఇంకా వివరాలు రావాల్సి వుందని, పారదర్శకంగా, సమగ్రంగా దర్యాప్తు జరుగుతుందని తెలిపారుఐదుసార్లు డిప్యూటీ సిఎంగకేవలం రెండున్నరేళ్ళ క్రితమే తన అంకుల్, ఎన్‌సిపి సుప్రీం నేత శరద్ పవార్ నుండి విడివడి బయటకు వచ్చిన అజిత్ పవార్ తన నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ కెరీర్‌లో అనేక కీలకమైన పదవులు నిర్వహించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద ఐదుసార్లు డిప్యూటీ ముఖ్యమంత్రిగా చేశారు. "ఏదో ఒకనాటికి ముఖ్యమంత్రిని అవుతాను, ఈరాష్ట్ర ప్రజల సంక్షేమానికి నా ఆలోచనలు, ప్రణాళికలన్నీ అమలు చేస్తాను.'అని అంటుండేవారు.

# ఇదిగో ఎక్సైజ్ స్కాం

హైదరాబాద్, : రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో మరో కుంభకోణానికి తెరలేపిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మైక్రో బేవరేజ్ దక్కించుకునేందు కు 110 అప్లికేషన్‌లు వచ్చాయని, అందు లో 25 అప్లికేషన్ల టెండర్‌లను ముఖ్యనేతకు, మంత్రికి ఇచ్చేందుకు సిద్ధమయ్యా రని తెలిపారు. ఈ అప్లికేషన్లలో మంత్రి 4, ముఖ్యనేత కోటా కింద 21 టెండర్లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని వెల్లడించా రుబుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. ఈ మధ్య ముఖ్య నేతకు నీడగా ఉండే వ్యక్తి వార్తల్లో నిలుస్తున్నారని, ముఖ్యనేతకు నీడగా ఉండే, ఆ నేత నేరుగా ముఖ్య నేత ఇంటి కి వెళ్తారని, ఈ మధ్య ముఖ్యనేత తిరుపతికి పోయినప్పుడు నీడగా ఉన్నారని వివ రించారుఈ కుంభకోణంలో భాగంగా ఒక్కొక్క బేవరేజ్ దగ్గర అన్ అఫీషియల్‌గా రూ. 1.80 కోట్లు తీసుకునేలా ఒప్పందం చేసుకున్నారని, అందులో రూ.1.50 కోట్లు ముఖ్యనేతకు, రూ.30 లక్ష లు తోడుగా ఉన్న వ్యక్తికి వెళ్తాయని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన వైన్స్ షాపుల టెండర్లలో లక్కీ డ్రా తీయకుండానే కొందరికి టెండర్లు వచ్చాయని చెప్పారు.రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా లిక్కర్ సరఫరా చేసే సంస్థలకు రూ.4,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని, 16 నెలల నుంచి సరఫరా చేసే కంపెనీలకు డబ్బు లు చెల్లించడం లేదని మండిపడ్డారు. దీంతో బ్రీజర్ సరఫరా రాష్ట్రంలో ఆగిపోయిందని, మిగిలిన కొన్ని కంపెనీలకు డబ్బులు చెల్లించ డం లేదని, మల్టీ నేషనల్ కంపెనీలు సరఫరా నిలిపివేస్తామని రాష్ట్ర ప్ర భుత్వానికి అనేక సార్లు లేఖలు రాశారని గుర్తుచేశారుమంత్రు ల మధ్య వాటాల పంచాయితీతో ఈ పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీని వల్ల రాష్ట్ర ఆదాయం దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు. హాలోగ్రామ్ టెండర్ వ్యవహా రంలో అల్లుడుకి కావాలని ముఖ్యనేత, తన కుమారుడుకి కావాలని మంత్రి పంచాయితీ లో ఐఏఎస్ అధికారి స్వచ్ఛంద విరమణకు దారితీసిందని మండిపడ్డారుమద్యం తయారీ ప్రభుత్వమా.. రైతు ప్రభుత్వమా?బీరు కంపెనీలకు ఇచ్చే ప్రాధాన్యత, రైతులకు ఇవ్వడం లేదన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులు అంటే చులకన అని హరీశ్ విమర్శించారు. ఇది మద్యం తయారీ ప్రభుత్వమా.. రైతు ప్రభుత్వమా అని ప్రశ్నించారు. మెదక్ జిల్లా సింగూర్ డ్యాం కింద రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించారని, సంగారెడ్డిలో 40వేల ఎకరాలకు, మెదక్ జిల్లా ఘనపురం కింద 30వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారని వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాలో ఉండే బీరు కంపెనీలకు మాత్రం ఎటువంటి హాని లేకుండా బీరు కంపెనీలకు నీళు సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారుఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ ఆదేశాలతో బీరు కంపెనీలకు నీళ్లు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారని, మద్యం తయారీదారులకు కొ మ్ము కాసేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గీత కార్మికులను వందల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఒక్క రూపాయి ఇవ్వలేదని, బీఆర్ఎస్ హయాంలో రూ. 5 లక్షల బీమా పథకం తీసుకొచ్చి గౌడన్నల కుటుంబాన్ని మేము ఆదుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ రూ.10 లక్షల బీమా ఇస్తామని చెప్పి రూ.10 లు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి అనేక మాటలు గౌడన్నలకు చెప్పి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మార్చిందని, గల్లీ గల్లీకి మద్యం దుకాణాలు తెచ్చారని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 10 వేల కోట్ల ఆదాయం పెంచుకున్నారని, మహిళలకు తులం బంగారం ఇవ్వడం లేదుగానీ, తాగుబోతుల తెలంగాణగా మాత్రం మార్చారని ఎద్దేవా చేశారు.

# 'పుర'పోరు.. గెలిచేదెవరు?

మొదటి పేజి తరువాయి

ఎన్నికలు జరగనున్నాయి. అన్ని పార్టీలు సమాయత్తంనల్లగొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను గెలిపించుకునేందుకు అన్ని పార్టీలు సమయతనవుతున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల అధికంగా ఉండడంతో ఆ పార్టీకి రెబెల్స్ బెడద పొంచి ఉంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి పోటీనిచ్చిన బీఆర్ఎస్ సైతం మున్సిపాలిటీలలో అధిక స్థానాలను సాధించేందుకు తగిన ప్రణాళికలను తయారు చేస్తుదీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ పార్టీల మధ్య గట్టి పోటీనే నెలకొనే అవకాశం ఉంది. కొన్ని మున్సిపాలిటీలలో పలు వార్డుల్లో బీజేపీ, సీపీఎం పార్టీల ప్రభావం అధికంగానే ఉంటుందనడంలో సందేహం లేదు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ జెండా గుర్తుపై జరగనున్న నేపథ్యంలో పార్టీల బలాబలాలు తోడవ్వనున్నాయి. దీంతో పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే.. మున్సిపల్ ఎన్నికలు కాస్త డిఫరెంట్గా ఉండనున్నాయని చెప్పొచ్చు..17 మున్సిపాలిటీలు ఇవే..ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్తోపాటు మిర్యాలగూడ, చిట్యాల, చండూరు, నందికొండ, హాలియా, దేవరకొండ మున్సిపాలిటీలు ఉండగా, సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, మోత్కూరు, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లిలు ఉన్నాయిఅయితే నకిరేకల్ మున్సిపాలిటీ పాలకవర్గంకు మే 6 వరకు సమయం ఉన్నందున ఎన్నికలు జరగడం లేదు. మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల పరిధిలోనీ 162 వార్డుల్లో సగం సీట్లను మహిళలకు కేటాయించారు. పరిధిలో 6,68,455 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 3,23,613 మంది పురుష ఓటర్లు, 3,44,713 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సుమారు సగం నియోజకవర్గాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టిపోటీనిచ్చింది. పంచాయతీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ కు కొంత ఆశాజనకంగా రావడంతో పార్టీ శ్రేణులకు మంచి జోష్ ను ఇచ్చింది. దీంతో అప్పటివరకు అంటిముట్టనట్టుగా తిరిగిన బీఆర్ఎస్ నాయకులంతా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించారు. దీనికితోడు ఈ మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తుపై ఉంటున్న నేపథ్యంలో తమకు కలిసి వస్తుందని మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ క్యాడర్ గంపెడాశలు పెట్టుకుంది.అక్కడ కాంగ్రెస్‌కు కలవరమే.. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కాంగ్రెస్ కు బీఆర్ఎస్ గట్టి పోటీచేనిచ్చిందని అర్థమవుతుంది. జిల్లాలో 6 మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో బీఆర్ఎస్ కొంత బలంగా ఉండడంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం గట్టి పోటీని ఇచ్చేందుకు సిద్ధమవుతుంది. ఇది కాంగ్రెస్ పార్టీకి కొంత కలవరపెట్టే విషయమైనప్పటికీ ఇక్కడ మున్సిపాలిటీ ఎన్నికలలో బీఆర్ఎస్ను చావు దెబ్బ కొట్టేందుకు అధికార పార్టీ నాయకులు వ్యూహరచనలు చేస్తున్నారు.

అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లు

# పకడ్బందీగా నిర్వహించాలి



హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవిహనుమకొండ ప్రతినిధి, జనవరి 28,తరంగాలు :అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగేశ్వరరావు, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులతో కలిసి జాతరలో ఏర్పాట్లు, నిర్వహణ అంశాల గురించి అదనపు కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ అగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సంద ర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా బాగుండాలని ఎంపీడీవోకు సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ లోని చారిత్రక

# ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కోటలో నూతన పురావస్తు మ్యూజియం అభివృద్ధిపై సమీక్ష



వరంగల్ ప్రతినిధి,జనవరి 28, తరంగాలు: వరంగల్ లోని చారిత్రక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.వరంగల్ కోటలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పురావస్తు మ్యూజియం అభివృద్ధి పనులపై బుధవారం హనుమకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఇతర అధికారులతో కలిసి మ్యూజియం అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్‌పాయ్, సీపీవో అజిత్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులు, టార్చ్ (టీమ్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ అండ్ హెరిటేజ్) కార్యదర్శి అరవింద్ ఆర్య, తదితరులు పాల్గొని, వరంగల్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరంగల్ పురావస్తు మ్యూజియంను వరంగల్ కోటలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. వరంగల్ కోటతో పాటు పరిసర వారసత్వ ప్రాంతాల్లో చేపట్టవలసిన మరమ్మత్తులు, అభివృద్ధి పనుల అంచనాల కోసం కుడా ఇంజనీరింగ్ విభాగం, హెరిటేజ్ శాఖలు సంయుక్తంగా త్వరలోనే స్థల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు.వరంగల్ కోటలోని మ్యూజియం అభివృద్ధి లో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ సదుపాయాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అలాగే మొగిలిచర్లలోని ఏకవీర దేవాలయ పునరుద్ధరణ, శాయంపేటలోని పాంచాలరాయ ఆలయ అభివృద్ధి, వరంగల్ కోటలోని శంభుని గుడి పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.వరంగల్ నగరానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు ఇంచార్జ్ టూరిజం ఆఫీసర్ అనిల్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 28,(తరంగాలు):మండలం లోని షాపెల్లి గ్రామా నికి చెందిన దరిపల్లి వెంకటయ్య గత వారం రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది . వారి కుటుంబానికి అన్నివేళలా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ శుభాస్ అన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ల పెల్లి సుభాష్ చంద్రబోస్ వార్డు ఉపసర్పంచ్ మమత రాజు, వార్డ్ సవభ్యులు లలిత, ప్రభాకర్ ఎండీ ముస్తఫా, ఊకంటి అనిల్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి

న్యూఢిల్లీ : గ్రామీణ ఉపాధి కల్పన కోసమే జిఆర్ఎఎంజి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభిస్తూ బుధవారం ఆమె ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్ము మాట్లాడుతూ దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని చెప్పారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పిఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామని చెప్పారు.పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం నాలుగు కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. 'పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. 10 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోంది. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లతో సేవలు విస్తరించాం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్ల మందికి ఉచిత వైద్య సేవలందిస్తున్నాం. గతేడాది 2.5 కోట్ల మందికి ఉచిత వైద్యం అందించాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే ఇండియా అగ్రస్థానంలో నిలిచింది. ఆక్వా, పాల ఉత్పత్తుల్లో ఇండియా ముందంజలో ఉంది' అని పేర్కొన్నారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని. గత 11 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. 'అవినీతి కట్టడితో ప్రభుత్వం ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12 లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ దేశం దూసుకెళ్తోంది. దేశం పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఇండియాను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం.. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్లో సైనికుల సత్తా చాటారు.

ఇండియాపై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తరువాత దేశ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా ఇండియా దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయం సమృద్ధి సాధించాలి. ముద్ర యోజనతో చిరు వ్యాపారులకు భారీగా రుణాలు ఇచ్చాం. పిఎం విశ్వకర్మ యోజనతో 20 లక్షల మందికి శిక్షణ ఇస్తున్నాం' అని తెలిపారజిఆర్ఎఎంజి చట్టంపై ప్రతిపక్షాల ఆందోళనజిఆర్ఎఎంజి చట్టంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు చేబూని తమ స్థానాల్లో నిల్చొని చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, జిఆర్ఎఎంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్లతో ప్రతిపక్ష సభ్యులు నినదించారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో గందరగోళం నెలకుంది.రాష్ట్రపతి ప్రసంగంలో వాస్తవం, జవాబుదారీతనం లేదు: మల్లికార్జున్ ఖరేష్ట్రపతి ప్రసంగంలో వాస్తవం, జవాబుదారీతనం లేదని రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. పేద ప్రజల గురించి ప్రసంగంలో నొక్కి చెప్పారని, కానీ వాస్తవానికి కోట్లాది మంది పేద ప్రజల జీవనోపాధికి ప్రధాన వనరు, పనిహక్కుకు హామీ ఇచ్చే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని విమర్శించారుకొత్తదేమీ లేదు: జాన్ బ్రిట్టాస్రాష్ట్రపతి ప్రసంగంలో కొత్తదేమీ లేదని సిపిఎం రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. కేంద్ర మంత్రివర్గం తయారు చేసిన ప్రతిని రాష్ట్రపతి చదివి వినిపించారన్నారు. గతంలో చెప్పినవే రాష్ట్రపతితో చెప్పించారని తెలిపారు. దేశంలో రైతులు, కార్మికులు, యువత, మహిళలు, మైనార్టీలు, విద్యార్థుల సమస్యలు, దేశ భద్రత, దేశ ఆర్థిక వ్యవస్థ, నిరుద్యోగం వంటి కీలక సమస్యలను రాష్ట్రపతి విస్మరించారన్నారు. పేదరికం తగ్గుదలకు కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చే, దాన్ని గొప్పగా చెప్పుకుంటునే, మరోవైపు పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

# విమాన ప్రమాదంపై విచారణ జరిపిస్తాం

పుణె: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవాం విమాన ప్రమాదంలో మరణించిన ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు) స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ... విమానం ల్యాడింగ్ వేళ సరైన వెలుతురు లేదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని, విమానం దిగడానికి ముందు ఏటీసీ పైలట్‌ను రన్‌వే కనిపిస్తోందా అని అడిగిందని, దానికి అతను కనిపించడం లేదని ధృవీకరించినట్లుగా తెలిపారఒక గో-అరౌండ్ తర్వాత, విమానం తిరిగి ల్యాండింగ్ కోసం వచ్చిందని, అప్పుడు మళ్లీ పైలట్‌ను ల్యాండింగ్ కోసం రన్‌వే కనిపిస్తోందా అని అడిగారు. దానికి పైలట్ రన్‌వే కనిపిస్తోందని చెప్పడంతోనే ఏటీసీ ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చిన తర్వాత ఈ ప్రమాదం జరిగినట్లు కనిపించిందని విమానయాన కేంద్రమంత్రి వెల్లడించారు. విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందడం పట్ల నా హృదయం దుఃఖంతో బరువెక్కిందని, అజిత్ దాదా ఇక మన మధ్య లేరనే నిజాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టంగా ఉందన్నారుఈ ఘటనలో మరణించిన మిగతా నలుగురి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, అజిత్ దాదా ప్రజా సేవలో తనకున్న అనుభవం కారణంగా తమకు ఎంతో మార్గనిర్దేశం చేసేవారని గుర్తు చేసుకున్నారు. ఇది మహారాష్ట్రకు పూడ్చలేని లోటు అని, ఆయన లాంటి నాయకులను చూడడం చాలా కష్టమని, ఈ తీవ్ర దుఃఖ సమయంలో అజిత్ దాదా కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# సామాజిక పరివర్తనకు జైళ్లశాఖలో సంస్కరణలు

-విశాఖపట్నం: 'జైళ్లలో సంస్కరణలు తెస్తున్నాం. సామాజిక పరివర్తనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. జైళ్ల ఆధునికీకరణకు కేంద్రం రూ.960 కోట్లు కేటాయించింది. ఖైదీల భద్రత, సంక్షేమానికి రూ.161 కోట్లు ఇస్తోంది. ప్రతి రాష్ట్రానికీ ఏటా 'నిర్ధన్ ఖైదీ సహాయ యోజన' కింద రూ.20 కోట్లు ప్రత్యేకంగా కేటాయిస్తున్నాం. జరిమానా కట్టలేని పరిస్థితుల్లో జైల్లో మగ్గుతున్న ఖైదీల కోసం ఈ పథకం తెచ్చాం. జైలంటే భయానక వాతావరణం కాకుండా, ఖైదీలు పరివర్తనతో బయటకు వెళ్లాలన్న ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారఏపీలోని విశాఖపట్నంలో జైళ్లశాఖ కరెక్షనల్ అడ్మినిస్ట్రేటర్స్ 9వ జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి మాట్లాడుతూ.. కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్) కోడ్, జైళ్ల శాఖలో అమలవుతున్న వివిధ పరివర్తన కార్యక్రమాలు మంచి ఫలితాలిస్తున్నాయన్నారు. 'జైళ్ల ఆధునికీకరణ ప్రారంభించాం. జైళ్ల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వచ్చినా కేంద్రం సహకరిస్తోంది. సదస్సులో అధికారులిచ్చే సూచనలు, సలహాలను స్వీకరిస్తాం'



అని బండి సంజయ్ తెలిపారు. అనంతరం ఖైదీలు తయారుచేసిన వస్తువులతో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు.

# మహనీయుల ఆదర్శాలను ఆచరించాలి

కె వి పి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై మాలోత్ సురేష్



నర్సింహులపేట జనవరి 28 తరంగాలు

మహనీయుల ఆదర్శాలను నేటితరం ఆచరించాలని ఆశయాలను సాధించాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ అన్నారు.బుధవారం నర్సింహులపేట మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో కెవిపిఎస్ 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ 28 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో కెవిపిఎస్ తన ప్రత్యేకతను చాటుకుందని అగ్రగామి గా నిలిచి ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. ప్రజా సంఘాల జిల్లా నాయకుడు గునిగంటి మోహన్ మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనంపై ప్రభుత్వంతో పోరాడి చట్టాలు సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషించి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చిర్ర సతీష్ మాట్లాడుతూ కెవిపిఎస్ రాష్ట్రంలో అణగారిన వర్గాల పక్షాన నికరంగా నిలబడుతున్నటువంటి సంస్థగా పేరుగాంచిందన్నారు కేవీపీఎస్ కార్యకర్తలు రాజీలేని పోరాటాలు నిర్మిస్తూ దళితుల పక్షపాత్రులుగా నిలుస్తున్నారని చెప్పారు రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు దళితులకు ఇంకాదక్కాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెదమాములయాకయ్య, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, కురంది సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క--సారక్క జాతర

-ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి

వర్ధన్నపేట ఆల్‌ఫోర్స్ స్కూల్లో ముందస్తు సమ్మక్క--సారక్క జాతర వేడుకలు



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 28,తరంగాలు: తెలంగాణ గిరిజనుల ఆత్మగౌరవం, పోరాట చరిత్రకు ప్రతీకగా నిలిచిన సమ్మక్క--సారక్క జాతరను ముందస్తుగా ఆల్‌ఫోర్స్ వర్ధన్నపేట స్కూల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సమ్మక్క--సారక్క జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తల్లి సమ్మక్క, కుమార్తె సారక్కలు ధైర్యం, త్యాగం, ధర్మానికి ప్రతిరూపాలని పేర్కొన్నారు. వారి పోరాట గాథ ప్రతి తరానికి స్ఫూర్తినిచ్చేదిగా నిలుస్తుందని తెలిపారు.ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన సమ్మక్క--సారక్క జాతర, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ జాతర ద్వారా ప్రజల్లో ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయ భావనలు బలపడతాయని, ముఖ్యంగా గిరిజనుల సంస్కృతి, ఆచారాలు తరతరాలకు చేరుతాయని వివరించారు.విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, గిరిజనుల పోరాటాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందస్తుగా ఈ జాతర వేడుకలను నిర్వహించడం జరిగిందని డా. నరేందర్ రెడ్డి తెలిపారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సమ్మక్క--సారక్కల చరిత్రను వివరిస్తూ ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. అధ్యాపకులు,



సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఆల్‌ఫోర్స్ వర్ధన్నపేట స్కూల్ విద్యారంగంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తెలిపారు.








# వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సారంగపాణి

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 28 తరంగాలు : వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.రాష్ట్రంలో పలువురు డీఎస్పీల బదిలీల్లో భాగంగా వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణిని నియమిస్తూ ఇటీవల డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈరోజు రిపోర్ట్ చేశారు.



# నాపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దు

**నేను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే ఉంటా -పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 28 తరంగాలు : నేను పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో, కొన్ని వార్తా మాధ్యమాల్లో వస్తున్న వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ వార్తలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా నన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే బిఆర్ఎస్ పార్టీలో నా ప్రయాణం కొనసాగుతుందని దయచేసి పాలేరు నియోజకవర్గ



ప్రజలు, నా అభిమానులు, కార్యకర్తలు ఇటువంటి పుకార్లను, ఊహాగానాలను నమ్మవద్దని మనవి చేస్తున్నాను.మేమంతా కేసీఆర్ వెంటే ఉంటామని, నేనంటే గిట్టను వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.మీ ఉపేందర్ రెడ్డిఎల్లప్పుడూ మీతోనే ఉంటాడని పాలేరు నియోజకవర్గం ప్రజలకు స్పష్టం చేశారు.

# హంటర్ రోడ్డులో హృదయవిదారక విషాదం

హనుమకొండ, జనవరి 28 తరంగాలు : హనుమకొండ హంటర్ రోడ్డులో సోమవారం రాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం నగరాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. 9 నెలల గర్భిణీ అయిన యువ డాక్టర్ ప్రాణాలు కోల్పోవడంతో ఈ ఘటన హృదయవిదారకంగా మారింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న డాక్టర్ను వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.కొలంబియా ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) సోమవారం సాయంత్రం విధులు ము గించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నారఈ క్ర మంలో హంటర్ రోడ్డులో వెనుక నుంచి వచ్చిన తీవ్రతకు డాక్టర్ మ మత రోడ్డుపై పడిపోయి ఆమెను సమీపంలోని ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ఘటన మరింత విషాదాన్ని మిగిల్చిం ది.

# మంత్రి ఇచ్చిన హామీని ఖాతరు చేయని కార్పొరేటర్లు

**-ఇండ్లు కూల్చివేత పై కార్పొరేటర్ల తీరు, పేదలపై జోరు -పెత్తనం చాలాఇస్తున్న కార్పొరేటరు-పేదల పై ప్రతాపం,పెద్దల పై మమకారం మంత్రి తుమ్మల హామీ నీటి మీద బుడగే నా!-కోర్టు స్టేను సైతం ధిక్కరిస్తున్న వైనం-అండగా నిలుస్తున్న సీపీఐ (ఎం)నాయకులపై నిర్బంధాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కష్టజీవులు-కన్నీరు కారుస్తున్న కూలీలు**







ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 28 తరంగాలు : పట్టాలు పొంది,అప్పులు చేసి ఇండ్లు నిర్మించుకున్న నిరుపేదల గోడు పట్టని పాలకులు వారు కష్టించి నిర్మించుకున్న ఇళ్లను కూల్చి వేస్తున్నారు. కోర్టు స్టే వున్నా...మంత్రి తుమ్మల ప్రజాభిప్రాయం మేరకే రోడ్ల విస్తరణ అని హామీ ఇచ్చినా...అధికారులు మాత్రం అవేమీ పట్టనట్లు అభివృద్ధి పేరుతో కూల్చి వేతలే పనిగా పెట్టుకున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.కార్పొరేటర్ల కమీషన్ల కోసమే కూల్చివేతఖమ్మం నగరంలో రోడ్డు విస్తరణ రగడ చోటు చేసుకుంది. పేద ప్రజల ఇండ్ల ను తొలగించి వారిని నిరాశ్రయులయ్యేలా ఈ విస్తరణ ఉండటమే దీనికి కారణంగా తెలుస్తుంది.ఖమ్మం నగరం లోని త్రీ టౌన్ ప్రాంతం లో గల ప్రకాశ్ నగర్ రోడ్డు విస్తరణ అవసరం లేక పోయినా కార్పొరేటర్ల భర్తలు కమీషన్ల కోసమే దీనిని చేయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజాభీష్టం మేరకే రోడ్డు విస్తరణ ఉంటుందని ప్రజలకు హామీ ఇచ్చినా పెత్తనం చెలాయిస్తున్న కార్పొరేటర్ల భర్తలు, కమీషన్ల కోసం మంత్రి హామీ ని సైతం లెక్కచేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.అవసరం లేకపోయినా విస్తరణ ఖమ్మం నగరంలోని17,28, 29,30,31డివిజన్లలో గల సుందరయ్య నగర్, శ్రీనివాస నగర్,ప్రకాశ్ నగర్ పంపింగ్ వెల్ రోడ్ ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ కు అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే ప్రస్తుతం వున్న 30 అడుగుల రోడ్డు ఈ ప్రాంతాల్లో సరిపోతుందని అధికారులు చెబుతున్నట్లు 100,70,80 అడుగుల రోడ్డు అవసరం లేదని స్థానికులు చెబుతున్నారు.ప్రస్తుతం 30 అడుగుల మేర వున్న మట్టి రోడ్డుపై సీసీ రోడ్డు నిర్మిస్తే సరిపోతుందని వారు పేర్కొంటున్నారు.అయినప్పటికీ అధికారులు బుదవారం పేదల ఇండ్లను కూల్చి వేశారు.

**అసలు చరిత్ర ఇదే**

రోడ్డు విస్తరకు అధికారులు కెనాల్ ను ఆక్రమించి నిర్మించారని చెబుతున్నారు.అయితే ప్రజలు అక్కడ కెనాల్ 30 అడుగులు మాత్రమే వుందని తాము ప్రవేట్ భూములు అప్పట్లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించామని ప్రజలు చెబుతున్నారు.ఒకనాడు రైతుల సాగు కోసం ఆకెనాల్ ను ఉపయోగించే వారని కాలక్రమేణా ప్లాట్లు చేసి అమ్ముకున్నారని వారు పేర్కొంటున్నారు.దుర్బుద్ధితో నే కార్పొరేటర్ల భర్తలు మార్కింగ్ చేయించారని వారు ఆరోపిస్తున్నారు.నోటీసులు ,ముందస్తు సమాచారం లేకుండా 28వ డివిజన్ పరిధిలోని ప్రకాశ్ నగర్ ప్రాంతంలో ఇండ్లు ఎటువంటి సమాచారం లేకుండా కూల్చి వేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.తన భర్త పక్షవాతం తో వున్నారని తాను ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలని రోదిస్తూ వాపోయారు.కొంత సమయం ఇవ్వాలని వేడుకున్నా కానికరించలేద నీ కన్నీటి పర్యంత మయ్యారు.పేదలకు ఒకన్యాయం,పెద్దలకు ఒక న్యాయమా అభివృద్ధి పనుల సందర్భంగా పేదలకు ఒక న్యాయం...పెద్దలకు ఒకన్యాయమా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.మున్నేరు వరదలను,అభివృద్ధిని సాకుగా చూపి ఇండ్లను కూల్చివేస్తున్న అధికారులు నగరంలోని పెద్దలు,బడాబాబులు ఆక్రమించిన వాటిని ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నిస్తున్నారు.లకారం వంటి చెరువులను ఆక్రమించిన వారిపై ఎందుకు నోరు మెదపడం లేదని మండి పడుతున్నారు.

**మంత్రి హామీ ఇచ్చినా**

రాష్ట్ర మంత్రిని గతంలో మూడు సార్లు స్థానిక ప్రజలు కలిసిన సందర్భం గా ప్రజాభీష్టం మేరకే రోడ్డు విస్తరణ ఉంటుందని స్పష్టం చేశారని అయినప్పటికీ కార్పొరేటర్ల భర్తలు కమీషన్ల కోసం ఇండ్లను అప్పటికప్పుడు, ఏ సమాచారం లేకుండా కూల్చి వేయించారని ప్రజలు తెలిపారు.

**ప్రశ్నించిన సిపిఐ (ఎం) పై నిర్బంధాలు**

ఇళ్ళ కూల్చివేత విషయమై గతంలోనే సిపిఐ ఎం నాయకులు బాధితులకు అండగా పలు పోరాటాలు చేశారు.దీని ఫలితంగా జిల్లా మంత్రి ప్రజాభీష్టం మేరకే కూల్చి వేతలు ఉంటాయని,కమీషనర్ అభిషేక్ అగస్త్య పేదల ఇండ్లను కూల్చ బోమని హామీ ఇచ్చారు.దీంతో సమస్య అంతా సద్దుమనిగిందని అందరూ అనుకున్నారు.కానీ తాజాగా ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు లను బుదవారం ఉదయం 5గంటలకే హౌస్ అరెస్టు చేసిన పోలీసులు కూల్చి వేతను ప్రారంభించారు.విషయం తెలుసుకున్న ఆపార్టీ త్రీ టౌన్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా రంజిత్ కూల్చి వేతపై ప్రశ్నించడంతో పోలీసులు స్థానికులతో కలిపి అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీసు స్టేషన్ కు తరలించారు.

**పోలీసుల పహారా నడుమ కూల్చి వేతలు**

ప్రకాశ్ నగర్ ప్రాంతంలో ఇండ్ల కూల్చివేత సందర్భంగా అధికారులు పోలీసులను భారీగా మోహరించారు.పోలిసుల పహారా నడుమ కూల్చివేతలు జరిగాయి.దీనిని స్థానికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలిసు స్టేషన్ కు తరలించారు.దీంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది.

**అక్రమ అరెస్టులను ఖండించండి**

సిపిఐ (ఎం)జిల్లా,ఖమ్మం డివిజన్ కార్యదర్శులు నున్నా నాగేశ్వర రావు, వై.విక్రంఖమ్మం నగరం లోని ప్రకాష్ నగర్ ప్రాంతంలో గల రావిచెట్టు బజార్ ప్రాంతంలో బుదవారం పేదల ఇండ్ల కూల్చివేత సందర్భంగా పోలీసులు గృహ నిర్భందం,అరెస్టు చేయడాన్ని సిపిఐ ఎం జిల్లా,ఖమ్మం డివిజన్ కార్యదర్శులు నున్నా నాగేశ్వర రావు,వై.విక్రం వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు.పేదప్రజల కు అండగా నిలిచిన తమ పార్టీ నాయకులు,తమను నిరాశ్రయులయులను చేయవద్దన్న పేద ప్రజలను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.గతంలో కూల్చమని హామీ ఇచ్చి ప్లాన్ ప్రకారం కూల్చివేశారని ఇది పాలకుల నియంతృత్వ ధోరణి నీ తెలియజేస్తుందన్నారు.ఈ అక్రమ అరెస్టులను ప్రజా తంత్ర వాదులందరు ఖండించాలని కోరారు.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అధికారులు ఇండ్ల కూల్చివేతలు చేపట్టారని,దశాబ్దాలుగా అదే ప్రాంతంలో ఇండ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న పేదల నివాసాలను జేసీబీలతో నేలమట్టం చేశారని తెలిపారు. వందలాది మంది పోలీసులను మోహరించి కూల్చివేతలు చేపట్టడం మహిళలను,పిల్లలను ఉద్రిక్తతకు,భయాందోళనలకు గురి చేసిందన్నారు. కూల్చివేతలను ప్రశ్నించిన ప్రజలను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లి పోలీస్ వాహనాల్లో ఎక్కించారని,ఎలాంటి నోటీసు, ముందస్తు హెచ్చరిక లేకుండా ఏకపక్షంగా చేపట్టిన చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లలో ఉన్న వస్తువులు తీసుకునేందుకు కొంత సమయం ఇవ్వాలని, కాస్త కరుణ చూపించాలని వేడుకున్నా పోలీసులు వినిపించుకోలేదని బాధితులు కన్నీటిపర్యంతమయ్యారని. ముందస్తు సమాచారం లేకపోవడంతో పలువురు కట్టుబట్టలతోనే రోడ్డుపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు నెలల క్రితం కాలువ విస్తరణ చేపట్టాలని అధికారులు నిర్ణయించినప్పటికీ, తమ పార్టీ ఆందోళన ఫలితంగా ఆగిపోయిందని కానీఇవాళ నేరుగా జేసీబీలు తీసుకొచ్చి ఇండ్లను కూల్చివేయడం అన్యాయమని తెలిపారు. ఇప్పటివరకు కష్టపడి సంపాదించుకున్న వస్తువులను ధ్వంసం చేశారని తెలిపారు.నగరం అభివృద్ధి కి తాము వ్యతిరేకం కాదని,అయితే పేదల ఇండ్లు కూలిస్తే తాము చూస్తూ ఊరుకోమని,బాధితులకు ప్రత్యామ్నాయం చూపాలని వారికి అప్పటి వరకు తమ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.



# నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల**

**21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన**




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 28 తరంగాలు : ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ.1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ద చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా



ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దిశా నిర్దేశం**

**డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి అధ్యక్షతన ముఖ్యనేతల సన్నాహక సమావేశం**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 28 తరంగాలు : ఖమ్మం కాంగ్రెస్ భవన్లో కార్పొరేషన్ ఎలక్షన్ల గురించి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలో గతంలో మూడు (3) మున్సిపాలిటీలు ఉన్నాయని ఇప్పుడు రెండు మున్సిపాలిటీలు పెరిగి మొత్తం ఐదు(5) మున్సిపాలిటీలు అయ్యాయని ఈ ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేయాలని ఆ దిశగా ప్రజల వద్దకు మనప్రజాపాలన అందిస్తున్న ఫలాలు ఓటర్లకు వివరించాలని ముఖ్య నాయకులను కోరారు.అదే విధంగా ముఖ్య నాయకులు ఈ ఐదు మున్సిపాలిటీలలో పార్టీ విజయం కొరకు పాటు పడుతూ అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,

శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభ్యర్ధుల విజయం కొరకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# 43వ సీనియర్ నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్‌కు నల్లగొండ హేమంత్ ఎంపిక

కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి.28, తరంగాలు :ఈ నెల 28 నుండి 31 వరకు పూణేలో నిర్వహించనున్న 43వ సీనియర్ నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్కు కేసముద్రం మండలం మహబూబాబాద్ జిల్లా చెందిన నల్లగొండ హేమంత్ ఎంపికయ్యాడని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. హేమంత్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని లయోలా కాలేజ్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. గతంలో కూడా తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచాడని తెలిపారు. హేమంత్ ఎంపిక పట్ల లయోలా కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి, తెలంగాణ పిఈటి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్ సోమేశ్వర్ రావు ,బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, ఇతర సీనియర్ క్రీడాకారులు మరియు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్ రావు అభినందనలు తెలిపారు.





# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



వరంగల్ ప్రతినిధి,28 జనవరి, తరంగాలు: వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాల్ కార్యాలయాల్లో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు.ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్ వో లతో మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చేఅభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ





ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో నేటి (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లోజిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగి ఇంటివద్దకే నాణ్యమైన వైద్యం

**వరంగల్ మెడికవర్ హాస్పిటల్ హోమ్ హెల్త్ కేర్ స్కీమ్**



హనుమకొండ, జనవరి.28, తరంగాలు ::మెడికవర్ హాస్పిటల్, వరంగల్ తమ రోగి కేంద్రిత వైద్య సేవల నిబద్ధతను మరోసారి చాటుతూ, ఆసుపత్రిలో అందించిన సమగ్ర చికిత్స అనంతరం ఇంటివద్ద కూడా నిరంతర వైద్య సహాయం అందించే మెడికవర్ హోమ్ హెల్త్ కేర్ సేవలను విజయవంతంగా అమలు చేసింది.86 సంవత్స రాల వయసున్న పి. రామానుజ చారి అనే పురుష రోగి నిద్రలేమి, మాత్రలు మింగడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో మెడికవ ర్ హాస్పిటల్, వరంగల్లో చేరారు. ఆయనకు కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. గిరీష్ లోయా పర్యవేక్షణలో చికిత్స అందించగా, డా. లక్ష్మణ్ (కన్సల్టెంట్ యూరాలజీ) మరియు డా. వెంకటేశ్వరరావు (కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజీ) ల నుంచి సలహాలు తీసుకు న్నారువిస్తృత వైద్య పరీక్షల అనంతరం రోగికి మెటబాలిక్ ఎన్సెఫలోపతి, పార్కిన్సన్ వ్యాధి, మూత్రనాళ ఇన్ఫెక్షన్, బీనైన్ ప్రోస్టాటిక్ హైపర్ప్లాసియా, షుగర్ మరియు అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.ఎమ్ఆర్ఐ బ్రెయిన్లో డిజెనరేటివ్ మార్పులు కనిపించగా, ఎలక్ట్రోలైట్స్ మరియు ఈఈజీ పరీక్షలు సాధారణంగా ఉన్నాయని,ఆహారం అందించేందుకు ఎండోస్కోపీ మార్గదర్శకంతో రైల్స్ ట్యూబ్ అమర్చారు.మూత్రం లో రక్తస్రావం కనిపించడంతో యూరాలజీ విభాగం సలహా మేరకు క్యాథెటరైజేషన్ మరియు బ్లాడర్ ఇరిగేషన్ చేపట్టారు.సకాలంలో అందించిన ఐవి ద్రవాలు, యాం టీబయాటిక్స్ మరియు అవసరమైన సహాయక చికిత్సల ఫలితంగా రోగి చైతన్యం మరియు సాధారణ ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. అనంతరం రోగి ని హీమోడైనమిక్‌గా స్థిరమైన పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారుడిశ్చార్జ్ అనంతరం కూడా చికిత్సలో ఎలాంటి అంతరాయం కలగకుం డా ఉండేందుకు, మెడికవర్ హాస్పిటల్ వరంగల్ ద్వారా సమగ్ర హోమ్ హెల్త్ కేర్ సేవలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బంది ఇంటికి వచ్చి సేవలందించడం, వైద్యులు కాలానుగుణంగా పర్యవేక్షణ చేయడం, శిక్షణ పొందిన కేర్టేకర్లు రోజువారీ అవసరాల్లో సహాయపడటం జరుగుతోంది.అదేవిధంగా వైటల్ సై న్స్ పర్యవేక్షణ, మందుల నిర్వహణ, క్యాథెటర్ సంరక్షణ, రైల్స్ ట్యూబ్ ద్వారా ఆహారం అందించడం మరియు పరిశుభ్రత పరిరక్షణ వంటి అన్ని వైద్య సేవలు రోగి ఇంటివద్దనే కొనసాగుతున్నాయి.

# పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తా

హనుమకొండ టౌన్, జనవరి.28, తరంగాలు : గడిచిన పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చి మ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేట ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు దాతలు ప్రకాష్ రెడ్డి తిరుమల ఆధ్వర్యంలో కంప్యూటర్ లు, టిఫిన్ బాక్స్ లను ఉచితంగా ఎమ్మెల్యే చేతుల మీదగా పాఠశాలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారుఅంతేకాకుండా అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్ నిర్మాణ పనులను చేపడతానని తెలిపారు.

అంతకుముందు హంటర్ రోడ్డు నంది హిల్స్ కాలనీలో సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారురోడ్డు, డ్రైనేజీ పరిస్థితులను పరిశీలించి, ప్రధాన రోడ్డు వెంట ఉన్న మురుగు కాల్వలను వెంటనే శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, కాంగ్రెస్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, రాజకుమార్, సత్తు రమేష్, నాయిని లక్ష్మారెడ్డి, కృష్ణ, కార్యకర్తలు, కాలనీవాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన 'పుర'పోరు

**మొదలైన నామినేషన్ల ప్రక్రియ జిల్లాలో రెండు మున్సిపాలిటీలు, ఒక మున్సిపల్ కార్పొరేషన్‌లో ఓట్ల జాతం**



భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28 తరంగాలు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో పట్టణ ప్రాంతాల్లో పురపోరుకు కోలాహలం మొదలైంది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్వీ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నామినేషన్లకు గడువు విధించారు.నామినేషన్ల ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొత్తగూడెం పట్టణంలో 29 డివిజన్లకు గాను 11 రూములను ఏర్పాటు చేశారు. 10 ,11, 12 డివిజనులకు రూమ్ నెంబర్ 1, 13, 14, 15, డివిజన్లకు రూమ్ నెంబర్ 2, 16, 17 డివిజన్లకు రూమ్ నెంబర్ 3, 18 ,19 డివిజన్లకు రూమ్ నెంబర్ 4, 24, 25 ,26 డివిజన్లకు రూమ్ నెంబర్ 5, 27, 28 డివిజన్లకు రూమ్ నెంబర్ 6, 29, 30 డివిజనులకు రూమ్ నెంబర్ 7, 49,50, 51 డివిజన్లకు రూమ్ నెంబర్ 8, 52, 53, 54, డివిజన్లకు రూమ్ నెంబర్ 9, 55, 56, 57 డివిజన్లకు రూమ్ నెంబర్ 10, 58, 59, 60 డివిజనులకు రూమ్ నెంబర్ 11ను కేటాయించారు. పాల్వంచ డివిజన్ పరిధిలోని 27 డివిజన్లో గాను 9 రూములను ఏర్పాటు చేశారు. 1.2,3 డివిజన్లో 1వ రూమ్ లో, 4,5,6 డివిజన్లో 2వ రూమ్ లో, 3వ రూమ్ లో 7, 8 ,9 డివిజన్లు. 31 ,32, 33 డివిజన్లు 13 వ రూములో, 34 35 36 డివిజన్ లు 14వ నెంబర్ రూములో, 37 38 39 డివిజన్ లు 15 నెంబర్ రూములో, 40,41 ,42 డివిజన్ లు 16వ నెంబర్ రూము, 43, 44, 45 డివిజన్ లు 17వ నెంబర్ రూము, 46 47 48 డివిజన్లు 18వ నెంబర్ రూములో నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పత్రాల జారీకి ఏర్పాట్లు చేశారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు అయిన అశ్వరావుపేట మున్సిపాలి టీలోని 22 వార్డులకు మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు.మున్సిపల్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం మిషన్ భగీరథ ప్రాజెక్ట్ కార్యాలయంలో పోటీ చేసే అభ్యర్థులు ఆయా కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద నామినేషన్లను వేసేందుకు ఏర్పాటులు పూర్తి చేశారు. 22 మంది రిటర్నింగ్ అధికారులను ఉన్నతాధికారులు నియమించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అవసరమైన పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుంచే నామినేషన్ల కేంద్రాల వద్ద ఆశావాహులు గుంపులు గుంపులుగా చేరి నామినే షన్ పత్రాలను తీసుకుంటున్నారుఇల్లందు.ఇల్లందు మున్సిపాలి టీలో 24 వార్డులకు నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేశారు.కార్పొరేషన్ లో 1,34,775 మంది ఓటర్లు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లలో 1,34,775 మంది ఓటర్లు ఉన్నారని. 60 డివిజన్లలో 65 లొకేషన్స్ 201 పోలింగ్ కేంద్రాలనుగుర్తించామన్నారు. సుజాతనగర్ 4 డివిజన్లకు సంబంధించి గ్రామాలు ఉన్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1050 ఓట్లు ఉండేలా చర్యలు తీసుకున్నాం.డిస్ట్రిబ్యూషన్ కౌంటర్, కౌంటింగ్ కేంద్రంగా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలను నిర్ణయించామన్నారు.

# ఆమనగల్లు 'పుర'పోరు




ఆమనగల్లు,జనవరి 28 తరంగాలు : దక్షిణ రంగారెడ్డి జిల్లాలోని కీలక మున్సిపాలిటీ అయిన ఆమనగల్లులో రాజకీయ వాతావరణం అప్పుడే వేడెక్కింది. ఈసారి మున్సిపల్ చైర్మన్ పీఠం 'జనరల్' (అన్-రిజర్వ్డ్) కావడంతో ఆశావహుల సంఖ్య చాంతాడంత పెరిగింది. పాత ముఖాలతో పాటు కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకునే యువనేతలు కూడా ఈసారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తహతహలాడుతున్నారుమహిళా ఓటర్లే 'కింగ్ మేకర్లుఆమనగల్లు మున్సిపాలిటీలో గెలుపోటములను శాసించేది మహిళా ఓటర్లే అని గణాంకాలు చెబుతున్నాయిమున్సిపాలిటీలో మొత్తం ఓటర్లు 16,984 ఉండగా అందులోమహిళలు: 8,509, పురుషులు: 8,475. పురుషుల కంటే 34 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటంతో, వారిని ఆకర్షించేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలోనూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తేనే గెలుపు సులభమవుతుందని భావిస్తున్నాయి.అధికార పార్టీ వ్యూహం: 'అభివృద్ధే మా అస్త్రం'అధికార పార్టీ నాయకులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే తమను గట్టెక్కిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. విఠాయిపల్లి, శ్రీనివాస కాలనీ వంటి పట్టున్న వార్డు లో కీలక ఓటు బ్యాంకులను కాపాడుకోవాలని చూస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన కోసం విడుదలైన నిధుల తో ఇటీవల మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గత మున్సిపల్ పాలకవర్గం అసమర్థత పాలన పై పలు విమర్శలు ఎక్కుపెట్టాలని ఎత్తు గడలు వేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ జనరల్ కోటా కావడంతో బలమైన సామాజిక వర్గ నేతలను బరిలోకి దించేందుకు కసరత్తు చేస్తున్నారు.ప్రతిపక్షాలు (దీ=ూ, దీజీూ, మరియు ఇతర పార్టీలు) పట్టణంలోని సమస్యలనే ప్రధాన అజెండాగా మార్చుకుంటున్నాయి. అధికార పార్టీ వైఫల్యాల ఎండగట్టాలని చూస్తుంది. మున్సిపాలిటీ లో శివాలయం నగర్, శాంతి నగర్, బీసీ కాలనీల్లో ఏళ్ల తరబడి వేధిస్తున్న డ్రైనేజీ సమస్య, శ్రీకాంత్ కాలనీ, పలు తండాలు, గుర్రం గుట్ట కాలనీలో చెత్త డంపింగ్ కేంద్రం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. 'కోట్లు కేటాయించినా మౌలిక సదుపాయాలు ఎక్కడ?' అంటూ అధికారులను, అధికార పార్టీ నేతలను నిలదీస్తున్నారువార్డుల వారీగా రసవత్తర పోరు ప్రతి వార్డులో సగటున 985 మంది ఓటర్లు మాత్రమే ఉండటంతో, కేవలం 10 నుండి 50 ఓట్ల తేడాతోనే ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉంది. అందుకే ప్రతి వీధిలోనూ అభ్యర్థులు ఇంటింటి ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారగెలుపును శాసించే అంశాలుచిరు వ్యాపారులకు గత కొన్ని ఏళ్లుగా లో 500 కుటుంబలకు కాంప్లెక్స్ నిర్మాణం అయితే వారికి బతుకుదెరువు కు ఆధారం దొరుకుతుంది. దీంతో మెజారిటీ చిరు వ్యాపారులు కాంప్లెక్స్ హామీ పై ఆశలు పెట్టుకొన్నారు.బీసీ కాలనీ, శాంతి నగర్లలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి వస్తుండటం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.ఆర్థిక సేవలుగుర్రం గుట్ట కాలనీ ప్రజలు చెత్త సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.

# వార్తలు రాసేవారితో కలిసి మంత్రులు తిరగాలా!

**సీఎం దేశంలో లేనందున నేనే మంత్రులను సమన్వయం చేస్తున్నా**

**ప్రజల్లో పిచ్చి భ్రమలను కలగజేయవద్దు -మున్సిపాలిటీల్లోనూ విజయం మాదే**

**మధిరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




ఎర్రుపాలెం, జనవరి 28 తరంగాలు : తమ ప్రభుత్వం మీద కొన్ని ఛానళ్లు పనిగట్టుకొని అనవసర వార్తలు ప్రచారం చేస్తున్నాయని, ప్రజల్లో పిచ్చి భ్రమలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. మున్సిపాలిటీ ఎన్నికల వ్యూహాలకు సంబంధించి మధిరలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి దేశంలో లేనందున తాను మంత్రులను సమన్వయం చేస్తున్నానన్నారు.ఇటీవల తాను, మంత్రులు కలిసి ఒకే కారులో వెళ్లడంపై ఓ ఛానల్ అనవసర ప్రచారం చేసిందని, తమ ప్రభుత్వంలోని మంత్రులు తమతో కాకపోతే వార్తలు రాసేవారితో, ప్రచారం చేసే వారితో కలిసి తిరగాలా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్ మా అందరి లక్ష్యం అని తెలిపారు. 'మున్సిపల్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాన్ని ప్రజాభవనంలో చర్చించాంనిజాంబాద్ పార్లమెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నిచోట్ల సమస్య ఎదురైనందున అందుకు సంబంధించిన మంత్రులు నాతో సమావేశం అయ్యారు' అని తెలి పారు. సింగరేణిలో టెండర్ల అంశంపై స్పష్టంగా పూర్తి ఆధారాలతో రాష్ట్ర ప్రజలందరికీ వివరించామని, అయినా కొందరు అందులోనే తిరుగుతాను అంటే ఇక వాళ్ల కర్మ అని అన్నారు. ఇక మున్సిపల్ ఎన్నికల గురించి మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచినట్టుగానే మున్సిపల్ ఎన్నికల్లోనూ అధికస్థానాలు గెలుచుకొని రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని అన్నారుమంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, పట్టణ ఇన్‌చార్జిలు సమిష్టిగా ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లగలిగే వారిని గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్కసారి కూడా నిర్వహించని గ్రూప్ వన్ పరీక్షను ప్రజా ప్రభుత్వం నిర్వహించడమే కాదు ఫలితాలు సైతం వెల్లడించి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు గ్రూప్ 2 సైతం పరీక్ష నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. రేర్, క్యూర్, ప్యూర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులకు సంబంధించిన అంశాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



హైదరాబాద్, జనవరి 28 తరంగాలు : తెలంగాణను అభివద్ధి రాష్ట్రంగా మార్చగలిగేది బీజేపీ మాత్రమేనని, పిల్లల భవిష్యత్, రైతుల జీవితం, రాష్ట్ర గౌరవం కోసం బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు కోరారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కారణంగా బీహార్, హర్యానా, మహారాష్ట్రల్లో బీజేపీ విజయాలు సాధించిందని, వికసిత్ భారత్ లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారమున్సిపల్ ఎన్నికల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి పునాది వేస్తామని, "సేవ్ తెలంగాణ – ఫర్ బీజేపీ" నినాదంతో ప్రజలను కోరారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు సమక్షంలో పెద్దఎత్తున న్యాయవాదులు బీపేపీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారుతెలంగాణ పర్యాటకఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బీజేపీలో పెద్దఎత్తున జూనియర్ న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు, అదేవిధంగా వారి బంధుమిత్రులు బీపేజీలో చేరడం సంతోషకరమన్నారు. న్యాయ వ్యవస్థలో వేగవంతమైన అభివృద్ధిని చూసి అడ్వకేట్లు, సమాజం దీనిని స్వాగతించారని ఆయన గుర్తుచేశారు పెండింగ్ కేసులు పరిష్కరించడం, ఖాళీగా ఉన్న జడ్జ్ పోస్టులను తెలంగాణలో దాదాపు 150 మంది యువ న్యాయవాదులు, ముఖ్యంగా సీనియర్ అడ్వకేట్లతో పాటు కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్లో అవకాశం పొందారని తెలిపారు. వెనుకబడిన, పేద వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారకమీషన్ల కాంగ్రెతెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయని, బీజేపీ అన్ని సీట్లలో పోటీ చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే పార్టీ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు బీఆర్ఎస్‌కు, తరువాత కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, కానీ రెండు పార్టీలు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచాయని విమర్శించారుమాటలకే పరిమితమైన పాలన చేశారని, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు ఏ వర్గానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ వ్యవస్థను 30 శాతానికి పెంచిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల మధ్య కలహాలు, కాంట్రాక్టర్లు, కమీషన్ వ్యవస్థ విస్తరించిందని విమర్శించారు. న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజినీర్లు, ఇతర ప్రొఫెషనల్స్ బీజేపీలో చేరి మద్దతు ప్రకటించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ భవిష్యత్ కోసం మేధావులు ముందుకు రావాలని, విద్య, ఉద్యోగాలు, రైతు సంక్షేమంపై ఆలోచన చేయాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారుగెలుపు కోసం కష్టపడామున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం అందరూ కష్టపడాలని నాయకులకు బీజేపీ ముఖ్యనేతలు దిశానిర్దేశం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారఈ సమావేశంలో మహారాష్ట్ర మంత్రి, ఎన్నికల ఇన్‌చార్జ్ అశీష్ షెలార్, రాజస్థాన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మున్సిపల్ ఎన్నికల కోఇన్‌చార్జ్ అశోక్ పర్ణామి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, పార్టీ సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, రాష్ట్ర ప్రధానకార్యదర్శులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఐఐటీ బాంబేలో 'ప్రాజెక్ట్ ఎవర్‌గ్రీన్' పూర్తి

హైదరాబాద్, జనవరి 28 తరంగాలు : ఐఐటీ బాం బేలో అలుమ్నీల ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఎవర్‌గ్రీన్' పూర్తయ్యి పూర్తిస్థాయిలో కార్యాచరణలోకి వచ్చింది. రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ భారతదేశంలోనే అతిపెద్ద అలుమ్నీ నేతృత్వంలోని విద్యార్థుల వసతి గృహాల ప్రాజెక్ట్‌గా గుర్తిం పు పొందింది. మొత్తం 3,70,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ సముదాయంలో 848 గదులు, 1,127 పడకలు ఉ న్నాయి. ఇది ఐఐటీ బాంబే చరిత్రలోనే అతిపెద్ద విద్యార్థుల హాస్టల్ ప్రాజెక్ట్‌గా నిలిచిందిఈ భవనాలకు ఐజీబీసీ గ్రీన్ హోమ్స్ రేటిం గ్ సిస్టమ్ కింద గోల్ సర్టిఫికేషన్ లభించగా, ఐఐటీ బాంబే క్యాంపస్‌లో ఈ గుర్తింపు పొం దిన తొలి భవనాలుగా ఇవి నిలిచాయి. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుభాసిస్ చౌధురితో జరిగిన చర్చల ద్వారా జరిగినట్లు ఐఐటీ బాంబే అధికారులు తెలిపారు. అలుమ్నీ నేతలు నారాయణ్ సుందరేశన్ (నిర్మాణ బాధ్యతలు), కిరాట్ పటేల్ (నిధుల సమీకరణ) ఈ ప్రాజెక్ట్ను ముందుండి నడిపించారుఈ కార్యక్రమానికి 1962 బ్యా చ్ నుంచి 2024 బ్యాచ్ వరకు చెందిన 2,700కిపైగా అలుమ్నీలు విరాళాలు అందించగా, దాదాపు 100 మం ది అలుమ్నీ వాలంటీర్లు తమ సేవలను అం దించారు. విరాళాల పరిమాణం 10 కోట్ల నుంచి 1,000 వరకు ఉంది. ఒక ప్రస్తుత విద్యార్థి ఇచ్చిన రూ.100 విరాళం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఐఐటీ బాంబే డైరెక్టర్ ప్రొఫెసర్ షిరీష్ కెదారే మా ట్లాడుతూ, అలుమ్నీలుసంస్థల సమన్వయంతో ఇలాంటి ప్రాజెక్టులు సాధ్యమవుతా యని పేర్కొన్నారు. విద్యార్థుల వసతి సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా, ఉన్నత విద్యా రంగంలో ప్రజాప్రైవేట్ భాగస్వామ్యానికి ఇది ఒక ఆదర్శంగా నిలుస్తుంద ని ఆయ న తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కి 25కిపైగా కార్పొరేట్ సంస్థలు మద్దతు అందించాయి.

# మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలి

### ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరు పెట్టాలి
### బహుజన రాజ్యం రావాలని తల్లులకు మొక్కుకున్న
### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్



హైదరాబాద్, జనవరి 28 తరంగాలు : ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర, తెలంగాణ రాష్ట్ర కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారంలో వెలసిన సమ్మక్క, సారక్క పండుగను తక్షణమే జాతీయ పండుగగా ప్రకటించాలనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. బుధవారం మేడారంలో వెలసిన వన దేవతలు సమ్మక్క సారలమ్మలను 50 మంది బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షులతో కలసి దర్శించుకున్నారఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ ల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు చేర్చడానికి పాఠ్య పుస్తకాల్లో చేర్చడంతో పాటు మొత్తంగా గ్రంథస్తం చేయాలన్నారు. కొత్తగూడెం జిల్లాకు భద్రాద్రి జిల్లా అని, భువనగిరి జిల్లాకు యాదాద్రి జిల్లా అని, గద్వాల జిల్లాకు జోగులాంబ జిల్లా అని పేరు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు .తక్షణమే ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మల జిల్లాగా పేరు పెట్టాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సమ్మక్క సారలమ్మల పౌరుషం, బహుజన వర్గాలు పుణికి పుచ్చుకోవాలని వారి స్ఫూర్తితో రాష్ట్రంలో మెజార్టీ ప్రజలైన బహుజనులకు ఆయన వెల్లడించారు. కోట్లాదిమంది తరలివచ్చే మేడారం జాతర ఏర్పాట్లు, గద్దెల నిర్మాణం అన్ని తానై దగ్గరుండి చూసుకుంటున్న సమ్మ క్క సారమ్మల వారసురాలు రాష్ట్ర మంత్రి సీతక్కకు జాజుల శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. సమ్మక్క సారలమ్మల ప్రతిరూపమే సీతక్క అని కొనియాడారు.కాగా మేడారం దర్శనానికి వచ్చిన జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్వాగతించి శాలువాతో సత్కరించి అమ్మవార్ల ప్రసాదాలు అందజేశారు.జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ, గుజ్జ కృష్ణ, వరంగల్ శ్రీనివాస్, కుల్కచర్ల శ్రీనివాస్, యాదగిరి గౌడ్, తాటికొండ విక్రమ్ గౌడ్, బి మణి మంజరి, దాడి మల్లయ్య యాదవ్, నరసింహ నాయక్ వీర స్వామి, తారకేశ్వరీ, సంధ్యారాణి, శ్రీనివాస్ గౌడ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కేంద్రంగా జగిత్యాల

### ఏసీబీ దాడులు, విజిలెన్స్ విచారణేఎమ్మెల్యే సంజయ్ చేసిన అభివృద్ధా?
### మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ధ్వజం



కోరుట్ల/జగిత్యాల,జనవరి 28 తరంగాలు : జగిత్యాల మున్సిపాలిటీని ఎమ్మెల్యే సంజయ్ భ్రష్టు పట్టించారని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి విమర్శించారు. జగిత్యాలను అవినీతి కేంద్రంగా మార్చారని, ఏసీబీ దాడులు, విజిలెన్స్ విచారణలే ఎమ్మెల్యే సంజయ్ అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గల ఇందిరా భవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సీటు ఖాళీ అయితే చట్టంలో లొసుగులు ఆసరాగా చేసుకొని బలహీనవర్గాల హక్కులను కాజేశారని మండిపడ్డారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభించి రెండేళ్లు కావస్తున్నా ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని ప్రశ్నించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా అభివృద్ధిని పట్టించుకోలేదని, ఉన్నది మాట్లాడితే ఉలికెందుకని ఎమ్మెల్యే సంజయ్‌పై ఫైర్ అయ్యారు. గత ఐదు సంవత్సరాల మున్సిపల్ పాలకమండలి పదవీకాలంలో 16 మంది కమిషనర్లు మారటం దేశంలోనే ఎక్కడా ఈ పరిస్థితి ఉండదన్నారు. కమిషనర్లు పనిచేయలేదని పంపించారా? ఎనిమిది మంది ఉద్యో గులు జైలు పాలు కావడం మీ పుణ్యం కాదా? అని ప్రశ్నించార'మీరు ఎన్నుకున్న మీ పార్టీ చైర్‌పర్సన్ వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభతో రాజీనామా చేయడం కళ్ల ముందు జరిగింది. బలహీన వర్గాలకు చెందిన సీట్ ఖాళీ అయితే భర్తీ చేసే ప్రయత్నం చేయాల్సి ఉన్నా ఆ దిశగా కనీస ప్రయత్నం ఎందుకు చేయలేదు. అసెంబ్లీలో సవరణ అవసరం లేకుండా కేవలం పాలనా పరమైన సవరణతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడంతో నా వంతు బాధ్యతగా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి బలహీన వర్గాలకు కేటాయించిన సీట్లు భర్తీ చేయించిన. మీరు చట్టాలలో లొసుగులను ఆసరాగా చేసుకొని హక్కులు కాజేస్తు న్నాంవైస్ చైర్మన్ లేకుంటే ప్రభుత్వం నామినేటెడ్ చేస్తుందని ఎల్ఎల్‌గార్డెన్ రోడ్డు నిజామాబాద్ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా అవుతుంది. రోడ్డు పక్కన ఉన్న నిరుపేదలకు కనీ సం రెండు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయి స్తే ఇల్లు తొలగిస్తామని చెప్పి కనీసం ఇల్లు కేటాయించలేదు. పైగా నేను అడ్డుకుంటున్నా ను అని ఆరోపణలు చేయడం హాస్యాస్పదం' అన్నారు. 100 ఫీట్ల విస్తరణకు ప్రభుత్వానికి నివేదిస్తే కాంగ్రెస్‌కు ఎక్కడ పేరు వస్తదో అని తొక్కి పెట్టారని ఆరోపించారుఅమ్మ ఆదర్శ పాఠశాలకు మునిసిపల్ నుండి 35 లక్షల ఖర్చు చేసే వినియోగంలోకి తీసుకురాలేదు ఎందుకని ప్రశ్నించారు. చిన్న కాంట్రాక్టర్ల బిల్లు రాకపోతే మీకు బాధ లేదా అని ప్రశ్నించారు. జగిత్యాలలో నిత్యం తాగునీరు సరఫరా చేయడం కోసం వైఎస్ఆర్‌కు విజ్ఞప్తి చేయడంతో 2004లో 60 కోట్ల బడ్జెట్‌తో రూ. 25 కోట్లు మంజూరు చేశారని, వాటితో చేపట్టిన నిర్మించడంతో ఇప్పుడు అదే వాటర్ సప్లై చేస్తున్నారని చెప్పారు. 'పెట్రోల్ బంక్ అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోర్టు చెప్పింది వాటిని పట్టించుకో వాలి. అక్రమ నిర్మాణాలను తొలగించు నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయాలని కోరుతు న్నాం' అని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కు మార్ వాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా.. 'ఏసీబీ అధికారుల దాడులు, విజిలెన్స్ విచారణ, పోలీస్ ప్రజాప్రతినిధుల అనుమతితో చేస్తారా? జగిత్యాలలో జరిగే విచారణలు అన్నీ మీ అనుమతితోనే జరుగుతున్నాయని భావించాలి' అని అన్నారు.

# మూడు టెండర్లకు టీజీఐఐసీ ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 28 తరంగాలు : తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీఐఐసీ) మూడు కీలక అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుంచి జారీ చేసిన ఈ టెండర్ నోటీస్ నంబర్లు 59, 60, 61 (2025-26) కింద మొత్తం సుమారు రూ. 27.46 కోట్ల అం చనా వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ఈ టెండర్లలో భాగంగా మహబూబ్‌నగర్‌లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ కోసం కొత్త బ్రాంచ్ ఆఫీస్ భవనం నిర్మించనున్నాంతెలంగాణ పర్యాటకఈ పనికి అంచనా వ్యయం రూ. 11.18 కోట్లుగా నిర్ణయించారు. దీంతో జిల్లా కేంద్రం లో ఆర్థిక సంస్థలకు మౌలిక వసతులు మెరుగుపడతాయని అధికారులు చెబుతున్నారు. అలాగే మెదక్ జిల్లా మనోహరాబాద్ మం డలం కొండాపూర్ గ్రామంలో ముప్పిరెడ్డిపల్లి జంక్షన్ నుంచి ఐపీ-- కొండాపూర్ ప్రవేశద్వారం వరకు ఉన్న ప్రస్తుత బీటీ రోడ్డును వెడల్పు చేసి బలోపేతం చేయనున్నారు. ఈ రహదారి అభివృద్ధి పనులకు రూ. 2.37 కోట్లు అంచనా వేశారు. ల దీంతో పరిశ్రమల ప్రాంతానికి రవా ణా సౌకర్యం మరింత మెరుగవుతుందని భావిస్తున్నారు. మరోవైపు రంగారెడ్డి జిల్లా హార్డ్‌వేర్ పార్క్--ఫేజ్-- లోని సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్‌లో అంతర్గత రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయి న్ నిర్మాణానికి కూడా టెండర్ నోటిఫికేషన్ విడుదలైంది. వెట్ మిక్స్ మెకడమ్, బ్లాక్ టాపింగ్‌తో చేపట్టే ఈ పనులకు రూ. 13.91 కోట్లుఅంచనా వ్యయం నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుతో హార్డ్‌వేర్ పార్క్‌లో మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కానున్నాయి. ఈ మూడు టెండర్లకు సంబంధించిన బిడ్లు జనవరి 27, 2026 సాయంత్రం 5 గంటల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులోకి వచ్చాయిబిడ్లు సమర్పించేందుకు చివరి తేదీగా ఫిబ్రవరి 11, 2026 మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు నిర్దేశించారు. అందుబాటులో ఉన్నట్టుటీజీఐఐసీ అధికారులు తెలిపారు. ఈ టెండర్ల ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల మౌలిక వసతులు, రహదారి అనుసంధానం మరింత బలోపేతం అవుతాయని, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# పురపోరు అగ్నిపరీక్షే!



హైదరాబాద్, జనవరి 28 తరంగాలు : ఈసారి పురపోరు బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అంతంత మాత్రంగానే సీట్లు దక్కించుకున్న బీజేపీకి ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష కానున్నాయి. అధికారంలోని కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయమని చెప్పుకునే కమలం పార్టీ ఇప్పు డు ఆశలన్నీ మున్సిపల్‌పైనే పెట్టుకుంది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలంటే ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ గెలవాల్సిన పరిస్థితి. ఈ ఫలితాలను బట్టే ప్రజల్లోకి పాజిటివ్ సంకేతాలు వెళ్తాయి.మొదటి నుంచి తమకు అర్బ న్ (పట్టణ) ప్రాంతాల్లోనే బలం ఉందని చెప్పుకుంటున్న బీజేపీ ఈ ఎన్నికల్లో అత్యధికంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, వార్డులను కైవసం చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే వరుసగా ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తూ నాయకులకు ఇన్‌చార్జీలు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే జాతీయ నాయకత్వం ముగ్గురు ఎన్నికల ఇన్‌చార్జీలు, కో ఇన్‌చార్జీలను నియమించగా త్వరలోనే జాతీయ అధ్యక్షుడితోపాటు పలువురు జాతీయ నాయకులకు ఏకంగా రంగంలోకి దింపబోతోంటార్గెట్ గట్టిదే.రాష్ట్రంలో ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలు, 2,996 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ ప్రక్రియకు రేపటితో ఆఖరు గడువు. అయితే గత మున్సిపల్ ఎన్నికల్లో 322 కౌన్సిలర్లు, కార్పొరేటర్లను బీజేపీ గెలుచుకుంది. వీటితోపాటు ఐదు మున్సిపల్ చైర్మన్లను బీజేపీ తమ ఖాతాలో వేసుకుంది. మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 5000 మందిని బరిలోకి దింపి 800 నుంచి 1000 వరకు పంచాయతీలను గెలుచుకుందిగ్రామీణంలో తమకు పెద్దగా బలం లేదని, పట్టణమే తమ బలమని కమలం పార్టీ ముందు నుంచి అంటోంది. ప్రజల్లోనూ బీజేపీ అంటే అర్బన్ పార్టీ అనే ముద్రనే ఉంది. ఇప్పుడిదే బీజేపీకి అగ్నిపరీక్షగా మారింది. మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. రాజకీయ పార్టీల గుర్తుల మీద ఈ ఎన్నికలు జరుగనుండటంతో పురపోరులో ఏ పార్టీ బలమెంతో స్పష్టమవుతుంది. తమకున్న పేరును నిలుపుకోవాలన్నా...వచ్చే జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలన్నా ఈ ఎన్నికల్లో కచ్చితంగా విజయబావుటా ఎగురవేయాల్సిందేఇందులో భాగంగానే బీజేపీ ఈసారి పెద్ద టార్గెట్‌ను పెట్టుకుంది. మొత్తం మున్సిపాలిటీల్లో 50 నుంచి 60 శాతం వరకు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏడు కార్పొరేషన్లలో నాలుగు నుంచి ఐదు వరకు గెలుచుకునేలా వ్యూహాలను అమలు చేస్తోంది. వీటితోపాటు పార్టీ తన ఉనికిని చాటుకునేలా ఎక్కువ కార్పొరేటర్లు, కౌన్సిలర్లను గెలుచుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో వారం రోజుల క్రితం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు భేటీ అయ్యారు. ఢిల్లీ నుంచి ఆయన వచ్చిన వెంటనే అత్యవసరంగా పార్టీ పదాధికారుల మీటింగ్ నిర్వహించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. జాతీయ నాయకత్వం ఇప్పటికే ముగ్గురిని రంగంలోకి దింపిందని, వారికి మున్సిల్ ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ.. మహారాష్ట్ర మంత్రి ఆశిష్ శెలార్‌కు, కోఇన్‌చార్జ్‌లుగా రేఖా శర్మ, అశోక్‌కు బాధ్యతలను అప్పగించిందని పేర్కొన్నారవీరు ముఖ్యనాయకులతో వరుసగా ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తూ ఎన్నికల వ్యూహాలను రచిస్తున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఆయా జిల్లాలు, నియోజకవర్గాలు, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎన్నికల టాస్క్‌లను అప్పగించారు. వీటికితోడూ ఇప్పటికే జిల్లా, మున్సిపాలిటీల వారీగా మరికొంత మంది రాష్ట్ర నేతలను ఇన్‌చార్జీలుగా రాష్ట్ర నాయకత్వం నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా రెండు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంఫిబ్రవరి 7, 9వ తేదీల్లో వీటిని నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఈ సభలను ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయించారు. తొలుత ఐదు సభలను నిర్వహించాలని అనుకున్న పార్టీ నేతలు దాన్ని రెండుకు కుదించినట్లుగా తెలిసింది. ఈ సభల ద్వారా ఓటర్లను ఆకర్షించేందుకు బీజేపీ జాతీయ స్థాయి దిగ్గజాలను రంగంలోకి దించుతోందితెలంగాణ పర్యాటకపార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హాతో పాటు కీలక నేత అమిత్‌షా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉండడంతో ఎన్ని సభలు నిర్వహిస్తారో...ఎంత మంది నేతలు వస్తారనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలంటే కమలనాథులకు ఈ పురపోరు ఎన్నికలు మాత్రం పరీక్షే అని చెప్పాలి.

# గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట

### టికెట్ కోసం ఆశవహుల తహతహ నామినేషన్ల సందడి షురూ



కామారెడ్డి, జనవరి 28 తరంగాలు : గెలుపు గుర్రాల కోసం పార్టీలు అన్వేషిస్తున్నాయి. గెలిచే అభ్యర్థులు ఉంటే ఏ పార్టీలో ఉన్న తమ పార్టీలోకి వస్తే బీఫామ్ తమ వీకే ఇస్తామంటూ పార్టీలు ఆఫర్ పెడుతున్నాయి. నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ బిచ్కుంద మున్సిపాలిటీలో అభ్యర్థుల సందడి నెలకొంది. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన ఆశావాహులు మున్సిపల్ కార్యాలయాలకు తమ అనుచరులతో వచ్చి నామినేషన్లు షురూ చేశారు. దీంతో మున్సిపాలిటీలు సందడిగా మారాయిగలుపు గుర్రాల కోసం వేటమున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ కౌన్సిలర్లు గెలిస్తే మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చనే ఉద్దేశంతో అధికార పార్టీ కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష పార్టీలైన బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు నేతలు వార్డులలో ఇతర పార్టీలలో ఉన్న వారిని సైతం గెలిచే అవకాశం ఉన్నవారికి తమ పార్టీ బీఫామ్ ఇస్తామని తమ పార్టీలోకి రావడమే ఆలస్యం బీఫామ్ తో పాటు నామినేషన్ వేయండి అంటూ అభ్యర్థులకు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.అసలే రిజర్వేషన్లు కలిసి వచ్చిన వారికి ఏ పార్టీ నుంచి పోటీ చేయాలి అనే సందిగ్ధంలో పలువురు అభ్యర్థులు ఉన్నారు. అసలే మూడు రోజుల సమయమే నామినేషన్లు వేసేందుకు ఉండడంతో తమ పార్టీలో నీ వారు బీఫామ్ ఇవ్వకుంటే మీ పార్టీ తరపున పోటీ చేస్తా ప్లీజ్ అంటూ కొందరు ఆశావాహులు ఆఫర్ ఇచ్చిన పార్టీల నేతలకు వేడుకుంటున్నారు. కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీల నేతలు మాత్రం గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చి తమ పార్టీ అభ్యర్థి గా గెలిపించి మున్సిపల్ పీఠాన్ని తమ పార్టీ ఖాతాలో వేసుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు.అభ్యర్థులకు పార్టీల ఆఫర్ అక్కడ బీఫాం రాదు ఈ పార్టీ లోకి వస్తే బి ఫామ్ నీకే అంటూ ఆఫర్ పెడుతున్నారూ.జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల కోసం వేట షురూ చేసింది. ప్రతిపక్ష పార్టీలో ఉండి గెలుస్తారు అని భావిస్తున్న వారికి అధికార పార్టీ నేతలు తమ అనుచరులతో ఆఫర్ పెడుతున్నారు. ప్రతిపక్ష బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నేతలు సైతం తమ పార్టీలోకి వస్తే మీకే బీఫామ్ అంటూ ఆఫర్ పెడుతున్నాయి. దీంతో గెలుపు కోసం ఆశిస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు చైర్మన్ అభ్యర్థులు ఏ పార్టీలోకి వెళ్లాలి ఏ పార్టీ నుంచి పోటీ చేయాలి అవకాశం ఏ విధంగా కలిసి వస్తుందని ఆలోచిస్తున్నారుమున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రభుత్వం షురూ చేయడంతో మొదటి రోజు బుధవారం ఆశావాహులు నామినేషన్లు వేయడం చేశారు. కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ బిచ్కుంద మున్సిపాలిటీలలో ఐదు గంటల వరకే సమయం గడువు ఉండడంతో సర్టిఫికెట్ల కోసం తంటాలు పడి తెచ్చుకొని నామినేషన్లు వేశారు. మరో రెండు రోజులు మాత్రమే నామినేషన్లు అవకాశం ఉండడంతో పోటీ చేస్తాం అనుకున్నా ఆశావాహులు పార్టీ బీఫామ్ తర్వాత ఆలోచించొచ్చు ప్రస్తుతం నామినేషన్ మాత్రం వేసేద్దాం అంటూ నామినేషన్ వేయడం ఆశవాహూలు షురూ చేశారదీంతో జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపల్ కార్యాలయాలు సందడిగా మారాయి. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ఆశావాహులు నామినేషన్ వేసేందుకు తమ వేసేందుకు ఇద్దరు బలపరచాల్సి ఉండడంతో వారి ఇంటి టాక్స్ చెల్లించేందుకు అభ్యర్థులతో పాటు బలపరిచే అభ్యర్థుల ఇంటి, కులాయి టాక్స్ లను చెల్లిస్తున్నారుసలహా కేంద్రాలు ఏర్పాటుమున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థు లు ఏ ఏ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుంది, ఆవరణలో సలహా కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారుఆయా మున్సిపల్ కమిషనర్లు సైతం మున్సిపల్ ఎన్నికల కు ఏర్పాట్లు పూర్తి చేసి పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కు మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణకు సాధారణ పర్యవేక్షకులను సైతం ప్రభుత్వం నియమించింది.

తరంగాలు
Tharangalu Daily News Paper



# నగరపాలికలన్నీ నెగ్గేలా.. కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి



**మంత్రులు, ముఖ్య నేతలకు ప్రచార బాధ్యతలు**

**గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్య నేతలకు సీఎం పిలుపు**

హైదరాబాద్,జనవరి 28 తరంగాలు : మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం ఏడు కార్పొరేషన్లను దక్కించుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రస్థాయిలో ముఖ్యనేతలను ఎంపిక చేసి వాటిలో ప్రచార బాధ్యతలను అప్పగించింది. ప్రతి కార్పొరేషన్‌కు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రచార వ్యూహం రచించి పోరాడాలని నిర్ణయించింది. నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, కొత్తగూడెం, మంచిర్యాల, మహబూబ్‌నగర్, రామగుండం కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో నిజామాబాద్, కరీంనగర్, రామగుండం కార్పొరేషన్లు కాగా... ఈసారి మిగిలినవీ నగరపాలక సంస్థలుగా మారాయినిజామాబాద్, కరీంనగర్‌లలో...నిజామాబాద్, కరీంనగర్‌లలో భాజపా, భారత రాష్ట్ర సమితిలతో త్రిముఖ పోరు ఎదురవుతుందని కాంగ్రెస్ వర్గాల అంచనా. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభావం పెద్దగా లేని ఈ రెండు కార్పొరేషన్లను దక్కించుకునేందుకు సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు పార్టీ.. ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించింది. స్థానిక నేతలందరినీ సమన్వయపరిచి గెలుపు దిశగా పార్టీని నడిపేందుకు వారి అనుభవం ఉపకరిస్తుందని నేతలు చెపుతున్నారు. కరీంనగర్‌లో గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క డివిజన్ కూడా దక్కలేదు. ఇన్‌ఛార్జి తుమ్మల, ఈ ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు ఇక్కడ గెలుపును వ్యక్తిగత ప్రతిష్ఠగా తీసుకుని ప్రచార బాధ్యతలు నిర్వహించాలని పార్టీ సూచించింది. కరీంనగర్‌లో భాజపా తరఫున కేంద్ర మంత్రి బండి సంజయ్, భారత రాష్ట్ర సమితి తరఫున మాజీ మంత్రి గంగుల కమలాకర్‌కు పట్టున్నందున వారి వ్యూహాలకు దీటుగా పనిచేయాలని ఇన్‌ఛార్జి మంత్రి తుమ్మల పార్టీ శ్రేణులను సమాయత్తపరుస్తున్నాంప్రముఖుల సొంత జిల్లాల్లో..నిజామాబాద్.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మహబూబ్‌నగర్.. సీఎం రేవంత్‌రెడ్డి, నల్గొండ.. మంత్రి కోమటిరెడ్డి సొంత ఉమ్మడి జిల్లా కేంద్రాలవడంతో వీటిల్లో గెలుపు పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా మారింది. నిజామాబాద్‌లో నెగ్గడానికి మహేశ్‌కుమార్‌గౌడ్, అక్కడ ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్‌అలీ దృష్టిపెట్టారు. ఈ నగరంలో మజ్లిస్‌కు కూడా పట్టున్నందున ఆ పార్టీతో సమన్వయం చేసుకుంటే నగరపాలక సంస్థ దక్కుతుందని కాంగ్రెస్ అంచనమహబూబ్‌నగర్‌లోని కొన్ని డివిజన్లలో భాజపా, భారత రాష్ట్ర సమితిలతో త్రిముఖపోరు, మిగిలినచోట్ల భారత రాష్ట్ర సమితితో ప్రధాన పోటీ ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది. సీఎం సొంత జిల్లా కేంద్రం కావడంతో ముఖ్యనేతలు ప్రచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాం నల్గొండ నుంచి మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నందున నగరపాలక సంస్థలో పార్టీని గెలిపించాలని నేతలు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటల్లోనే... మొత్తం 48కి 45 డివిజన్లకు కాంగ్రెస్ అభ్యర్థులను ఆయన ప్రకటించారు. భాజపా, భారత రాష్ట్ర సమితిలు ఈ నగరంలో గతంలో మున్సిపాలిటీని నెగ్గినా ఈసారి నగరపాలకసంస్థగా జరుగుతున్న తొలి ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించాలని కాంగ్రెస్ యత్నిస్తో కొత్తగూడెంలో మిత్రపక్షమైన సీపీఐ 27 డివిజన్లను పొత్తులో కేటాయించాలని కాంగ్రెస్‌ను అడుగుతోంది. పొత్తు పంపకాలు తేలి కలిసి పోటీచేస్తే నగరపాలక సంస్థ దక్కుతుందనేది అధికార పార్టీ అంచనా. ఇక్కడ భారత రాష్ట్ర సమితితోనే ప్రధాన పోటీ అని కాంగ్రెస్ వర్గాలు తెలిపాం రామగుండం, మంచిర్యాలలో బొగ్గు గనుల కార్మికుల ఓట్లు అధికంగా ఉన్నందున వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులపై నేతలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కార్పొరేషన్లు నెగ్గుతామని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారుఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక జరిగేలా చూడండి: సీఎం రేవంత్‌రెడఅమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితర నేతలతో మాట్లాడుతూ అత్యధిక మున్సిపాలిటీలతో పాటు, కార్పొరేషన్లన్నీ నెగ్గేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారని సమాచారం. లోపాలు తలెత్తకుండా అభ్యర్థులను ఎంపిక చేయాలని చెప్పినట్లు తెలుస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులుగా నియమితులైన మంత్రులతోపాటు ఇతర ముఖ్య నేతలంతా క్షేత్ర స్థాయిలోనే ఉంటూ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించాలని సీఎం స్పష్టం చేసినట్లు తెలుస్తోందిఇన్‌ఛార్జి మంత్రి.. స్థానిక నేతలతో చర్చించి ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక జరిగేలా చూడాలని నిర్దేశించారని తెలిసింది. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తరవాత వచ్చే నెల 3 నుంచి వరసగా రోజుకో బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. 3న తొలుత మిర్యాలగూడ, 4న జగిత్యాల, 5న చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లలో జరిగే కాంగ్రెస్ ఎన్నికల సభల్లో రేవంత్‌రెడ్డి పాల్గొనే అవకాశాలున్నట్లు తెలిపాయి. సీఎం అమెరికా నుంచి తిరిగి వచ్చిన తరవాత ఈ పర్యటన వివరాలను పార్టీ అధికారికంగా

# కాంగ్రెస్‌కు తీరిక లేదు.. బీజేపీకి సోయి లేదు

**అన్ని హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం**
**చోద్యం చూస్తున్న బీజేపీ**
**మున్సిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**బీఆర్ఎస్‌లో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**



హైదరాబాద్, జనవరి 28 తరంగాలు : తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తి, బాధలో ఉన్నారని, దానిని పట్టించుకునేందుకు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్‌కు తీరి క, ఉద్దేశం లేదని.. ఈ విషయంలో కేం ద్రంలోని బీజేపీకి సోయిలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించా రు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీల ను తుంగలో తొక్కిందని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధిచెప్పి బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారఈ ఎన్నికల్లో అందరూ కలిసి సమష్టిగా పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాకుండా రానున్న ప్రతి ఎన్నికల్లో నూ గులాబీ జెండాకు, కారు గుర్తుకు మద్దతు ఇచ్చి కేసీఆర్‌ను తిరిగి సీఎం చేయాలని కోరా రు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కాం గ్రెస్, 12 ఏండ్లుగా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా టైం పాస్ చేస్తున్నాయని, అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తన అనుచరులతో కలిసి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరగా, పార్టీ కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించాతెలివిలేని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అందుకే కేసీఆర్, గత ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తూ పరిపాలనను వదిలిపెట్టారని విమర్శించారు. రైతుబంధు ఎక్కడ పోయిందంటే లాగుల తొండలు ఇడుస్తా, ఆడబిడ్డలకు నూరు రోజు ల్లో 2,500 ఇస్తావంటివి అంటే పేగులు మెడ లో వేసుకుంటా, తులం బంగారమేదని గట్టిగా అడిగితే గుడ్లు పీకి గోటీలాడుతా అంటడని ఎద్దేవా చేశారటెక్నాలజీ గాడ్జెటుఅడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి వాటి అమలు ను పూర్తిగా విస్మరించారని, హామీల అమలు ను ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులు, అబద్ధాలకు దిగుతున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పూర్తిగా అబద్ధాల మీద పరిపాలన చేయడం అలవాటు చేసుకున్నారని విమర్శించారు. కేవలం పరిపాలన చేతగాక అప్పుల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పా రఅప్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్, కాగ్ ఏజెన్సీలు నామమాత్రపు అప్పు మాత్రమే ఉందని చెబుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పుల సంఖ్య పెంచి తప్పుడు లెక్కలు చూపుతోందని కేటీఆర్ ఆరోపించారు. అయితే కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ప్రతి పైసా అప్పును సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించిందని గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు, విద్యాలయాలు, ఆసుపత్రులు నిర్మించామని పేర్కొన్నారురేవంత్‌రెడ్డి రెండేళ్లలో తెచ్చిన రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుతో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి కార్యక్ర మం కూడా చేపట్టారా అని ప్రశ్నించారు. ఆ అప్పును ఎక్క డ ఖర్చు పెట్టారో ప్రజలకు చెప్పాలని డిమాం డ్ చేశారు. కనీసం ఒక్క ప్రాజెక్టైనా నిర్మించారా? సంక్షేమంపై ఖర్చు చేశారా? అని నిలదీ శారు. కేసీఆర్ అన్ని సగబెడితే.. రేవంత్‌రెడ్డి అన్ని ఎగబెట్టుడు, రాష్ట్రాన్ని పండబెట్టుడు తప్ప ఏమీ చేయలేదని విమర్శించారుతాకట్లుంటే సర్దుకుని పోవాలేగత ఎన్నికలప్పుడు అక్కడక్కడ ఎమ్మెల్యేలపై కొంత కోపం ఉన్నందునే కొన్ని చోట్ల ఓడగొట్టారని, కానీ రాబోయే ఎన్నికల్లో ఏ నియో జకవర్గంలోనైనా కేసీఆర్ పంపించిన వారినే గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ అన్ని చూసుకునే టిక్కెట్లు ఇస్తారని, గులాబీ కండు వా కప్పుకుని, కారు గుర్తుతో ఎవరు వచ్చినా గెలిపించాలని సూచించారు. పార్టీలో చిన్న, చిన్న తాక ట్లు ఉంటాయని, గులుగాలే, అలుగాలే కానీ అవన్నీ అర్రలోనే చేసుకోవాలని సూచించారుతిరిగి పార్టీలోకి వచ్చిన ఆరూరి రమేష్‌కు కేటీఆర్ హృదయపూర్వక స్వాగతం పలికారు. రెండేళ్లలో బీజేపీ--, కాంగ్రెస్ వైఫల్యాలను చూసిన తర్వాత ప్రజలంతా కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఆరూరి రమేష్ గతంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని, దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో గెలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారరానున్న రోజు ల్లో కాంగ్రెస్ పాలనను చూసిన తర్వాత వర్ధన్నపేటలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. గతంలో పార్టీ నాయకులతో పాటు ప్రస్తుతం ఉన్న ప్రతి ఒక్కరినీ కలుపుకొని సమష్టిగా ముందుకు వెళ్లి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించాలని రమేష్‌ను కోరారకోవర్టులా కడియం: అరూరి రమేషచిన్న పొలగాడు తప్పిపోయి గాయిగాయి తిరిగి ఇంటికి వచ్చినంత సంబురంగా ఉందని బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. అనేక మందిపై బురదజల్లి రాజకీయంగా ఎదగకుండా చేసిన మహానుభావుడు కడియం శ్రీహరి అని మండిపడ్డారు. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డితో ములాఖత్ అయి, నా ఓటమితోపాటు వరంగల్ జిల్లాలో చాలా నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయేలా కోవర్టులాగా పనిచేసి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారుదయాకర్‌రావు మాట్లాడుతూ... సర్పంచ్ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో అరూరి రమేష్ ఉంటే వన్‌సైడ్ గెలిచేవారమని, అయి నా ఇప్పటికీ చాలా సర్పంచు స్థానాలను గెలుచుకున్నామన్నారు. కష్టకాలంలో ఉన్న నాయ కులను, కార్యకర్తలను కాపాడుకోవాలని కేటీఆర్, హరీశ్‌రావుకు విజజప్తిచేశారుఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబో యే రోజుల్లో భారీమెజార్టీతో వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేను గెలిపించుకుని కేసీఆర్‌ను సీఎంను చేసుకునేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. అరూరి రమేష్ కొద్దీ అలకతో వెళ్లినా, మళ్లీ ఎప్పుడు వద్దామా అనే చూశారన్నారు. కడియం శ్రీహరి లాంటి వారి గూడ గుయ్యిమనేటట్టు వరంగల్ పరిధిలోని మున్సిపాలిటీలన్నీ గెలువాలన్నారు. మాజీమంత్రి సత్యవతి మాట్లాడుతూ.. వరంగల గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగురవేద్దామన్నారు.బరువెక్కిన గుండె తేలికైనట్టు ప్రతిఒక్కరిలో కనిపిస్తుందని, తెలంగాణ రాష్ట్రం కూడా అదే మాదిరి కేసీఆర్ వైపు చూస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ అంటే నమ్మకం, భద్రత, భరోసా.. కానీ రెండేళ్లలో ప్రజల్లో అవిలేకుండా పోయాయన్నారు. కరోనా వచ్చినా, పెద్దనోట్ల రద్దు అయినా కేసీఆర్ హయాంలో రైతుబంధు మాత్రం ఆగలేదని గుర్తు చేశా రు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అంతా ఆగమాగం, సగం సగం.. దేనిపైనా నమ్మకం లేకుండా పోయిందని విమర్శించవానాకాలం పంటకు ఎరువులు దొరుకుతాయ నే నమ్మకంలేదని, ఫిబ్రవరి వచ్చినా ఇప్పటికీ రైతుబంధు రాలేదని, వస్తదో.. రాదో చెప్పే దిక్కేలేదని మండిపడ్డారు. పిల్లలు చదువుతున్న గురుకులాల నుంచి అర్ధరాత్రి ఫోన్ వస్తే ఏం జరిగిందోనని భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. 'నేను రాను బిడ్డో స ర్కార్ దవాఖానా'లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరిస్థితి నెలకొందని తెలిపారు. వర్ధన్నపేట, స్టేషన్‌ఘనపూర్‌లో కో అంటే ఎకరం కోటి రూపాయలుండే.. కానీ ఇప్పుడు బిడ్డ పెళ్లి అర ఎకరం అమ్ముదామంటే కొనేటోడే లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రమంతా ఆగమాగం.. జగన్నాథం అయింద ని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ గెలవదని, బీజేపీకి స్థానం లేదనడానికి రమేష్ బీఆర్ఎస్‌లోకి రావడమే నిదర్శనమన్నారు. ఇంకో ఏడాది పోతే కాంగ్రెసోళ్లు కూడా లైన్ కడుతారని, కానీ ఈ కాంగ్రెస్ దొంగలను తీసుకునేది ఉండదన్నారు.

# మహోన్నత సాహిత్యాన్ని సృజించిన తెలుగుతేజం వేటూరి



రాయదుర్గం, జనవరి 28 తరంగాలు : మహోన్నత సాహిత్యాన్ని సంగీత ప్రపంచానికి అందించిన తెలుగు తేజం వేటూరి అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు కొనియాడారు. ఆయన పాటల తోటమాలి అని అభివర్ణించారు. మాదాపూర్ శిల్పకళా వేదికలో బుధవారం అమెరికా వేటూరి సాహిత్యాభిమాన సమితి ఆధ్వర్యంలో..సమర్పణలో 'కవికు లాలంకరణ వేటూరి సాహితీ మహోత్సవం' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు సంపుటాల (ఎనిమిది పుస్తకాలు) వేటూరి సినీ, సినీయేతర సాహిత్యాన్ని ఆవిష్కరించారు. వెంకయ్యనా యుడు మాట్లాడుతూ.. సినిమా వ్యాపారం మాత్రమే కాకూడదని, భాష, సంస్కృతిని పరిరక్షించే మాధ్యమంగా నిలవాలన్నారు. సినిమాల్లో సామాజిక దృక్పథం ఉండాల న్నా రు. పురాణ, ఉపనిషత్తుల సారాంశాన్ని రెండు ముక్కల్లో చెప్పగల గొప్ప సాహితీవేత్త వేటూరి అని ప్రస్తుతించారు. తెలుగు భాష పరిరక్షణకు ఆయన అనునిత్యం తపించే వారని గుర్తుచేశారు. అమెరికా వేటూరి సాహిత్యాభిమాన సమితి అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ తెలుగు భాష సంరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారమాజీ మంత్రి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రసంగిస్తూ.. తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించకపోవడంతో జాతీయ పురస్కారాన్ని తిరస్కరించడమే కాక, ఆ హోదా సాధించేందుకు పోరాడిన ఉద్యమ దీప్తి వేటూరి అని అన్నారు. సినీ గేయ రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ.. వేటూరికి సాహిత్యంతోపాటు సంగీతంపైనా అపారమైన రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ.. ఏడు రకాల కవిత్వాన్ని పుణికి పుచ్చుకున్న గొప్ప కవి వేటూరి అని కొనియాడారు. వేటూరిపై రాసిన ప్రశంసాపత్రాన్ని తనికెళ్ల భరణి చదివి వినిపించారవేటూరి సతీమణి సీతామహాలక్ష్మి, కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక సలహాదారు జి.సతీశ్‌రెడ్డి, సంగీత దర్శకులు మాధవపెద్ది సురేశ్, కోటి, మణిశర్మ, కేఎం రాధాకృష్ణన్, ఆధ్యాత్మిక గురువు శ్రీరామ్, రచయితలు ఎర్రాప్రగడ రామకృష్ణ, విజయసారథి, సినీ గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, డైరెక్టర్ వీఎన్ ఆదిత్య, గాయని శారద తదితరులు పాల్గొన్నారు. వేటూరి రచించగా.. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాడిన పలు గీతాలను ఎస్పీ చరణ్, ఎస్పీ శైలజ, పలువురు యువ గాయకులు ఆలపించి అలరించారు.

# మత్తు ఇంజక్షన్ ఇచ్చి తల్లిదండ్రుల హత్య

వికారాబాద్, జనవరి 28 తరంగాలు : కులాంతర వివాహానికి అడ్డొస్తున్నారని తల్లిదండ్రులను కడతేర్చిందో కుమార్తె. ఒళు నొప్పులకు మందు ఇస్తున్నా నంటూ ఒకరి తర్వాత ఒకరికి అధిక మో తాదులో మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఘాతుకానికి పాల్పడింది. ఆపై ఏడుపు నటిస్తూ సహజ మరణాలుగా చిత్రీకరించబోయింది. ఘటనా స్థలిలో లభించిన సిరంజీల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేయగా కుమార్తె దురాగతం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం యాచారం గ్రామంలో జరిగింది. కేసు వివరాలను వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ధారూర్ సీఐ రఘురాములు బుధవారం వెల్లడించారు. యాచారానికి చెందిన నక్కలి దశరథం(58), లక్ష్మి(54) దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు.మూడో కుమార్తె సురేఖ(25) మినహా అందరికీ పెళ్లిళ్లయ్యాయి. కుమారుడు అశోక్ భార్యాపిల్లలతో బంట్వారంలో దుస్తుల దుకాణం నడుపుతూ జీవిస్తున్నాడు. సురేఖ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఆమెకు ఏడాది కిందట సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలానికి చెందిన యువకుడు(డ్రైవరు) ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. అది కాస్త ప్రేమగా మారింది. సురేఖ ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పగా.. కులాలు వేరు కావడంతో తీవ్రంగా వ్యతిరేకించారు. పెళ్లి సంబంధాలు చూడటం ప్రారంభించారు. దీంతో ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లిదండ్రులను హతమార్చాలని పథకం రచించింది. కలిసి భోజనం చేసి..వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి పనిచేస్తున్న ప్రైవేటు ఆస్పత్రి నుంచి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే మత్తు మందును సేకరించింది. ఔషధ దుకాణంలో మూడు సిరంజీలను కొనుగోలు చేసింది. ఈ నెల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసింది. అనంతరం మరోమారు పెళ్లి ప్రస్తావన తీసుకురాగా వారు కసురుకున్నారు. వారిని చంపాలని.. తల్లి లక్ష్మికి 10 గంటల వేళ వెంట తెచ్చుకున్న మత్తు మందు మోతాదుకు మించి ఇచ్చింది. కొద్దిసేపటికే ఆమె శాశ్వత నిద్రలోకి జారుకోగా.. నిద్రపోతున్నట్లు పడుకోబెట్టిం ది. అనంతరం ఇంటి బయట చలిమంట కాచుకుంటున్న తండ్రి దశరథం దగ్గరికెళ్లింది. ఆయనకూ ఒళ్లు నొప్పులుండటంతో సూది మందు ఇవ్వగా.. ఆయన కుప్పకూలి చనిపోయాడు.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com